ESTD : 1999

విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్
STATE VISION

గురువారం 29-10-2026 పేజీలు : 16

యూనియన్ బ్యాంకులో కూలిన సీలింగ్

- భయాందోళనతో పరుగులు తీసిన ఖాతాదారులు
- సిబ్బంది.కొద్దిపాటి గాయాలతో బయటపడ్డ పలువురు

2 పేజీలో...

ఉత్సవాలకు ఆహ్వానం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని జూబ్లీహిల్స్ నివాసంలో కలిసిన శ్రీ కృష్ణ సదర్ సమ్మేళనం ఉత్సవ కమిటీ ప్రతినిధులు.

వచ్చే నెల 4న ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే సదర్ ఉత్సవాలకు ఆహ్వానం.

సదర్ ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలిపిన కమిటీ ప్రతినిధులు.

కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణ సదర్ సమ్మేళనం ఉత్సవ కమిటీ ఛైర్మన్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, యాదాద్రి బోర్డు సభ్యురాలు ఈశ్వరమ్మ యాదవ్, మేడ్చల్ డీసీసీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, ఇతర నాయకులు.

కష్టకాలంలో సర్కార్ చేయూత !

- తెలంగాణ రేషన్ కార్డుదారులకు అదిరిపోయే గుడ్ న్యూస్!
- ఇక బియ్యం మాత్రమే కాదు, పప్పు
- నూనె - పంచదార - కారం కూడా సబ్సిడీపై!
- సర్కార్ సూపర్ ప్లాన్ రెడీ
- ఇంటి బడ్జెట్ కు లక్షలాది కుటుంబాలకు భారీ ఊరట!

తెలంగాణ స్టేట్ బ్యూరో, విజన్ ఆంధ్ర, అక్టోబర్ 28: తెలంగాణలోని లక్షలాది పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం తీపి కబురు అందించేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటివరకు నెలకు కేవలం బియ్యం మాత్రమే వచ్చే రేషన్ దుకాణంలో ఇకపై రోజూ వాడే నిత్యావసర సరుకులు మొత్తం సబ్సిడీ ధరకే అందించేందుకు సర్కార్ సూపర్ ప్లాన్ రూపొందిస్తోంది.

ధరల భారం తట్టుకోలేక తల్లడిల్లిపోతున్న ప్రతి కుటుంబానికి ఇది నిజమైన ఊరట కానుంది.

ఎల్‌నినో విపరీతం – వర్షాభావం, పంట నష్టం!

ఈ కష్టానికి కారణం ఎల్‌నినో (జుశ్రీ చీఱఅశీ) ప్రభావం. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. కావాల్సిన సమయంలో వర్షాలు పడకపోవడంతో పంటల దిగుబడి భారీగా తగ్గిపోయింది.

పొలాల్లో పంట లేకపోతే మార్కెట్ కు సరుకు ఎలా వస్తుంది? వచ్చినా ధర ఎలా తగ్గుతుంది? అందుకే ధరలు అందరి పరిధికి అందకుండా పోతున్నాయి.

9 పేజీలో...

మోదీ ఇంటి ముందు ఎంపీ అరవింద్ బిక్షాటన చేస్తే బాగుండేది.

- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నిజామాబాద్ అక్టోబర్28:(విజన్ ఆంధ్ర) : ఎంపీ అర్వింద్? భిక్షాటన మోదీ ఇంటి ముందు చేస్తే బాగుండేదని ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భూపతిరెడ్డి మాట్లాడారు. ఎంపీ అర్వింద్? భిక్షాటన చేయాలంటే మోడీ ఇంటి ముందు, పార్లమెంట్ ముందు భిక్షాటన చేయాల్సిందని ఎమ్మెల్యే భూపతిరెడ్డి సలహా ఇచ్చారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం ఆయన భిక్షాటన చేస్తే బాగుండేదన్నారు. నిజామాబాద్? మాధవనగర్? ఆర్వోబీ కోసం సీఎం రేవంత్?రెడ్డి హామీ ఇచ్చారని.. ఇది తెలిసి ఎక్కడ క్రెడిట్? కాంగ్రెస్? వాళ్లకు వెళ్తుందేమోనని ఆగమేఘాల మీద నిరసన దీక్ష చేయడాన్ని ప్రజలు చూశారన్నారు.

పసుపు బోర్డు పై ఓపెన్ డిబెట్ కి సిద్దం...

పసుపు బోర్డుపై ఓపెన్? డిబేట్?కు తాను సిద్ధమని ఎంపీ అర్వింద్?కు భూపతిరెడ్డి సవాల్? విసిరారు. అన్ని ఆధారాలతో పసుపు బోర్డు కార్యాలయానికి తాను వస్తానన్నారు. పసుపు బోర్డు తేవడం అనేది బోర్డు తగిలించడం కాదని..బోర్డుతో రైతులకు కలిగిన ఉపయోగాన్ని తెలపాలన్నారు. ఆ పసుపు బోర్డు ఆఫీస్?ను మేమే అద్దెకిచ్చామన్నారు. దమ్ముంటే 8 మంది ఎంపీలు రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం కొట్లాడాలని సూచించారు. అంతేకానీ రోడ్లపై భిక్షాటన చేస్తే ఏమున్నుందని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగేష్ రెడ్డి నగర అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ ఉర్దు అకాడమీ ఛైర్మన్? తాహెర్?బిన్? హందాన్?, వ్యవసాయ కమిషన్? సభ్యుడు గడుగు గంగాధర్?, కాంగ్రెస్? నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఖేల్ ఖతం.. !

- 4 రాష్ట్రాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘోర ఓటమి - బ్యాలెట్ పై ప్రజలు చరిచిన చరిత్ర!
- దేశవ్యాప్తంగా 28 ఎమ్మెల్సీ సీట్లలో ఒక్క సీటు కూడా గెలవని కాంగ్రెస్!
- "ఓట్ చోరీ" ఆందోళన చేస్తుండగానే కాంగ్రెస్ కు బ్యాలెట్ తో షాక్!

తెలంగాణ స్టేట్ బ్యూరో, విజన్ ఆంధ్ర, అక్టోబర్ 28:కాంగ్రెస్ పార్టీకి దేశవ్యాప్తంగా అత్యంత ఘోరమైన పరాజయం ఎదురైంది. 4 రాష్ట్రాల్లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది. బ్యాలెట్ పద్ధతిలో జరిగిన ఈ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ కు బ్యాలెట్ ద్వారానే సమాధానం చెప్పారు. ఈవీఎం మీద నెపం వేసే పరిస్థితి లేకుండా, స్వయంగా ప్రజలే బ్యాలెట్ వేసి తిరస్కరించారు. ఈ ఓటమి కాంగ్రెస్ నాయకత్వం దేశవ్యాప్తంగా చేస్తున్న "ఓట్ చోరీ" ఆందోళన సమయంలోనే రావడం అత్యంత విశేషం. ప్రజలు బ్యాలెట్ నే నమ్ముతున్నారని, ఈవీఎం గొడవ అంతా కేవలం ఓటమిని కప్పిపుచ్చుకునేందుకే అని ఓటర్లు తేల్చి చెప్పారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

11 పేజీలో...

ఆరుతడి పంటలు పండించడానికి సబ్సిడీపై స్ప్రింకర్ల పైపులు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 28 : ఎలినో ప్రభావంతో ఏర్పడిన కరువును రైతులు తట్టుకోవడానికి అరుతడి పంటలు పండించుకోవడానికి వీలుగా సుధాకర్ కంపెనీకి చెందిన స్ప్రింక్లర్ పైపులను 60 శాతం సబ్సిడీ తోటి సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం మైసమ్మ వాగు తండా గ్రామలొ 38 మంది రైతులకి అందించడం జరిగింని మైసమ్మ వాగు తండా సర్పంచ్ భూక్యా కృష్ణ నాయక్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ జంగపల్లి ఐలయ్య, హార్టికల్చర్ ఆఫీసర్ బాలాజీ, మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు. అనంతరం సర్పంచ్ కృష్ణ నాయక్ మాట్లాడుతూ ఈ పైపులు తమకెంతో ఉపయోగపడతాయన్నారు. సబ్సిడీపై పైపులు ఇప్పించడముతో రైతులు ఆనందాన్ని వ్యక్తపరిచారు.

చలిలో వణికే నిరుపేదలకు రగ్గుల కొనుగోలుకు రూ.1,000 ఆర్థిక సహాయం

ముధోల్ :అక్టోబర్ 27:విజన్ ఆంధ్ర : చలికాలంలో రోడ్ల పక్కన, వివిధ ప్రాంతాల్లో ఆశ్రయం లేకుండా జీవిస్తున్న నిరుపేదలకు రగ్గులు పంపిణీ చేయాలనే సదుద్దేశంతో మా అమ్మ నాన్న ఫౌండేషన్ చేపట్టిన సేవా కార్యక్రమానికి స్పందించిన నిర్మల్‌కు చెందిన బిలోలి గ్రామ మాజీ సర్పంచ్ ముత్తన్న కుమారుడు శ్రీ బి. డాక్టర్ సందీప్ రూ. 1,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన సందీప్‌కు ఫౌండేషన్ వ్యవస్థాపకులు యం. ఆంజనేయులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

అన్ని ధానాల కన్నా రక్తదానం మిన్న

జన్నారం, అక్టోబర్ 28 (విజన్ ఆంధ్ర) : అన్ని ధానా ల కన్నా రక్తదానం మిన్న కాంగ్రెస్ పార్టీ జన్నారం మండలంలోని పోనకల్ అధ్యక్షులు మంద రాజేష్ అన్నారు. బుధవారం రోజున కరీంనగర్ లోని ప్రతి మ హాస్పిటలో అత్య వసరంగా రక్తం అవసరం ఉం డడంతో రాజేశ్ ను సంప్రదించగా ఆయన కరీంనగ ర్ వెళ్లి రక్తదానం చేసి ఆపదలో ఉన్నవాళ్లను ఆదు కున్నారు. ఇప్పటికి ఆయన ఐదు సార్లు రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న అని ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం మంచి అను భూతి కలిగిస్తుంది అని తెలిపారు. రక్తదానం చేసిన ఆయనను కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు అభినందిం చారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల నిరవధిక సమ్మెకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సంఘీభావం

- ▶20 ఏళ్లుగా సేవలందిస్తున్న ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి
- ▶మహిళా ఉద్యోగులకు 180 రోజుల ప్రసూతి సెలవులు కల్పించాలి
- ▶ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు బీఆర్‌ఎస్ పార్టీ తరపున పూర్తి అండగా ఉంటామని భరోసా

ఆదిలాబాద్ అర్బన్, అక్టోబర్ 28 (విజన్ ఆంధ్ర): ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధనకు బీఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ స్పష్టం చేశారు. ఆదిలాబాద్ జిల్లా డీఎంహెచ్‌వో కార్యాలయం ఎదుట ఎన్‌హెచ్‌ఎం జేఏసీ ఆధ్వర్యంలో గత 16 రోజులుగా కొనసాగుతున్న నిరవధిక సమ్మె శిబిరాన్ని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సందర్శించి, ఉద్యోగులకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. గత 20 సంవత్సరాలుగా ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు వైద్య రంగంలో నిరంతరం సేవలందిస్తున్నారని కొనియాడారు. అయితే, 2022 తర్వాత వారికి ఎలాంటి ఇంక్రిమెంట్లు మంజూరు కాకపోవడం చాలా బాధాకరమన్నారు. ఎన్నో ఏళ్లుగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వైద్య సేవలు అందిస్తున్న ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా మహిళా ఉద్యోగులకు 180 రోజుల

ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని, వారి ఇతర న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి వెంటనే అమలు చేయాలని కోరారు. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు చేస్తున్న ఈ పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ తరఫున సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఉద్యోగులు ఎవరూ అధైర్యపడవద్దని, వారి హక్కుల సాధన కోసం పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇస్తూ.. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

రామకృష్ణాపూర్,అక్టోబర్ 28 (విజన్ ఆంధ్ర) : అనారాగ్యంతో మృతి చెందిన జర్నలిస్ట్ పులిపాక శ్రీనివాస్ అంత్యక్రియలకు కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆర్థిక చేయూతనందించారు. బుధవారం స్థానిక రెండో వార్డు పరిధిలోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వోడ్నాల శ్రీనివాస్ పది వేల రూపాయలను కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంకులో కూలిన సీలింగ్

- ▶ భయాందోళనతో పరుగులు తీసిన ఖాతాదారులు
- ▶ సిబ్బంది.కొద్దిపాటి గాయాలతో బయటపడ్డ పలువురు

భూపాలపల్లి అక్టోబర్ 28 (విజన్ ఆంధ్ర) గణపురం మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ శాఖలో బుధవారం మధ్యాహ్నం పెను ప్రమాదం తప్పింది. బ్యాంకు కార్యకలాపాలు ముమ్మరంగా సాగుతున్న సమయంలో పైకప్పునకు ఉన్న ఫాల్ సీలింగ్ ఒక్కసారిగా కుప్పకూలింది. రోజూ మాదిరిగానే మధ్యాహ్నం వేళ ఖాతాదారులు నగదు లావాదేవీల నిమిత్తం కౌంటర్ల వద్ద వేచి ఉన్నారు. అదే సమయంలో బ్యాంకు పైభాగంలోని ఫాల్ సీలింగ్ షీట్లు, సపోర్ట్ ఫ్రేములు పెద్ద శబ్దంతో కౌంటర్లపై, వినియోగదారులు నిల్చున్న ప్రదేశంలో పడిపోయాయి. ఈ ఊహించని ఘటనతో బ్యాంకులోని ఖాతాదారులు, సిబ్బంది భయాందోళనకు గురై కేకలు వేస్తూ బయటకు పరుగులు తీశారు. ఈ ప్రమాదంలో కొందరు వినియోగదారులకు స్వల్ప గాయాలయ్యాయి. అదృష్టవశాత్తూ పెను ప్రమాదం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. సీలింగ్ శకలాలు కంప్యూటర్లు, క్యాష్ కౌంటర్లపై పడటంతో కార్యకలాపాలు తాత్కాలికంగా స్తంభించిపోయాయి. కాగా, బ్యాంకు భవన నిర్వహణ లోపం వల్లే ఈ ప్రమాదం జరిగిందని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని ఖాతాదారులు కోరుతున్నారు.

పెద్ద మల్లారెడ్డి పాఠశాలలో విద్యార్థులకు షూలు, నోట్‌బుక్స్ పంపిణీ..

-విద్యార్థుల విద్యాభివృద్ధికి చేయూత అందించడం అభినందనీయం

భిక్కనూర్ అక్టోబర్ 28 (విజన్ ఆంధ్ర): భిక్కనూర్ మండలంలోని పెద్ద మల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు షూలు, నోట్‌బుక్స్, ప్యాడ్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులను ప్రోత్సహించడంతో పాటు వారి విద్యాభివృద్ధికి తోడ్పడాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టారు. విద్యార్థులకు అవసరమైన సామగ్రిని పంపిణీ చేయడంతో పాఠశాల ఆవరణలో సందడి నెలకొంది.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రసన్న దేవి, గ్రామ సర్పంచ్ కోడూరి సాయ గౌడ్,ఉప సర్పంచ్ చైతన్య కొండల్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ టెంట్ హౌస్ స్వామి, సొసైటీ చైర్మన్ బాలగోని రాజా గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇటిక్యాల బాగా రెడ్డి, సీనియర్ నాయకులు ఇటిక్యాల సురేందర్ రెడ్డి, ఇటిక్యాల వెంకటేశ్వర రెడ్డి, తిప్పని ఇస్తారి, పిల్లి సంతోష్ పాల్గొన్నారు.

వార్డు సభ్యులు వడ్ల శ్రీనివాస్, నట్ట లింగం, తూముల నర్సింలుతో పాటు పలువురు నాయకులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు కల్పించాలి - జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి అక్టోబర్ 28 (విజన్ ఆంధ్ర) ఘనపురం మండల కేంద్రంలోని పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల, కళాశాలలో విద్యాబోధన తీరు, విద్యార్థుల హాజరు, మౌలిక వసతులు, ప్రయోగశాలల నిర్వహణను పరిశీలించారు.వివిధ తరగతులను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడి ఉపాధ్యాయుల బోధనా తీరును అడిగి తెలుసుకున్నారు. సైన్స్, గణితం, సాంఘిక శాస్త్రాలతో పాటు హెల్త్‌కేర్, రిటైల్ ఒకేషనల్ కోర్సుల తరగతులను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతంపై ఆరా తీస్తూ, అన్ని తరగతుల్లో వంద శాతం హాజరు నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ముఖ గుర్తింపు హాజరు తప్పని సరి అయిన స్పష్టం చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, హాస్టల్ వసతులు, ల్యాబ్ సౌకర్యాలను పరిశీలించారు. ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు తదితర విద్యుత్ పరికరాలు సక్రమంగా పనిచేసేలా చూడాలని, మరమ్మతులు అవసరమైన వాటిని వెంటనే బాగు చేయించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించిన కలెక్టర్ వారి భవిష్యత్ లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు, నర్సులు తదితర ఉన్నత స్థాయిలకు చేరుకోవాలనే లక్ష్యంతో క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకోవాలని సూచించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచాలని విద్యార్థులను ప్రోత్సహించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులకు సూచించారు. ఈ తనిఖీలో తహసీల్దార్ రాజేశ్వర రావు, ప్రిన్సిపాల్ తిరుపతి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు మొబిలిటీ స్టిక్స్ పంపిణీ

దివ్యాంగుల అభ్యున్నతికి దివ్యాంశక్తి ఫౌండేషన్ సేవలు అభినందనీయం: డాక్టర్ చంద్రకాంత్

తానూర్ :అక్టోబర్ 28:విజన్ ఆంధ్ర : దివ్యాంశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఓంకార్ హాస్పిటల్ డాక్టర్ చంద్రకాంత్ జోక్ దండే సహకారంతో దృష్టి లోపం ఉన్న దివ్యాంగులు నడవడానికి వీలుగా 30 మంది దివ్యాంగులకు మొబిలిటీ స్టిక్స్ పంపిణీ చేశారు. భైంసాలోని టీఆర్టీ భవన్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రకాంత్ మాట్లాడుతూ.. దివ్యాంగుల అభివృద్ధి, ఉన్నతి కోసం దివ్యాంశక్తి ఫౌండేషన్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ఇలాంటి సేవాకార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. దివ్యాంగుల సంక్షేమం కోసం దివ్యాంశక్తి ఫౌండేషన్ చేస్తున్న సేవలకు తమ హాస్పిటల్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సభాముఖంగా తెలిపారు. దివ్యాంగులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎల్వీ ప్రసాద్, బాబురావు, ఏకలవ్య ఫౌండేషన్ ట్రస్ట్ ప్రతినిధి దిగంబర్ జీ, దివ్యాంశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పంచగుడి మహేష్, శ్యామ్, లక్ష్మణ్, పరమేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఉప్పర్ షేర్వాని అందర్ పారేశాని

నిజామాబాద్ జిల్లా విజన్ ఆంధ్ర అక్టోబర్ 28:- నిజామాబాదు జిల్లా బాల్కొండ లో నూతనంగా ఏర్పడ్డ గ్రామ పంచాయతీ తీరు "ఉప్పర్ షేర్వాని అందర్ పారేశాని " లా ఉందని స్థానిక ప్రజలు పోరులు వాపో తున్నారు.స్థానిక సర్పంచ్ ఉపసర్పంచ్ ఏక పక్ష నిర్ణయాలు ప్రభుత్వం నుండి వచ్చే నిధుల ఖర్చు వ్యవహరాల పై ప్రశ్నిస్తూ సమాచార చట్టం పరిధిలో స్థానికులు దరఖాస్తు చేసుకోవడంతో బాల్కొండ ప్రజలు హర్షశీ వ్యక్తం చేస్తున్నారు.నూతన గ్రామ పాలక మండలి గెలిచి (09) నెలలో గ్రామంలోని

రోడ్లు మురికి కాలువలు అధ్వానంగా ఉన్నాయని

ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఇది ఇలా ఉండగా గ్రామ పరిశుభ్యం పేరుతో గ్రామ పంచాయతీ సభ్యులకు తెలియకుండా ఊర్లోని ఆడ పడుచులు ఇంటి ముందు పేడ తో " అలుకు చల్లి నట్లు " గ " మొరం పోసి ఎన్ని లక్షలు డ్రా చేసారో అని ప్రజలు ఆరోపిస్తున్నారు. అలాగే

తేదీ 22 -10-2026 బతుకమ్మ ఉత్సవాలు స్కూల్లో గ్రౌండ్ లో సర్పంచ్ ఉప సర్పంచ్ గ్రామ పంచాయతీ కార్యదర్శి తో పాటు (02) సభ్యులతో కలసి బతుకమ్మ ఉత్సవాలు ఏర్పాటు చేసారు, స్కూల్ గ్రౌండ్ లో ఆడిన ఒక్కో బతుకమ్మ గ్రూపు లోని ఒక్క మహిళకు రూ,, 200/-

చెల్లించారు ఈ డబ్బులు ఎవరివి ? గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పైగా బతుకమ్మ ఉత్సవాలు స్కూల్లో గ్రౌండ్ లో ఏర్పాటు చేస్తే ఊర్లోని చాలా మంది మహిళా గ్రూపుల వారు

స్కూల్లో గ్రౌండ్ కు రాకుండా దేశ స్వాతంత్రశీ పూర్వం నుండి ప్రతి సంవత్సరశీ బాల్కొండ, ఊరిలోని " బజార్ కూడలీ "

వద్దకు కొన్ని బృందాలు అలాగే చెరువు వద్ద మైదానానికి కొన్ని బృందాలు చేరుకొని బతుకమ్మ ఉత్సవాలు చేసుకున్నారని ఊరి ప్రజలు వాదిస్తున్నారు.

బతుకమ్మ ఉత్సవాలు స్కూల్లో గ్రౌండ్ లో కాకుండా ఊరి పెద్ద చెరువు పక్కన ఉన్న నాందేడ్ బేస్ వద్ద బ్రతుకమ్మ ఉత్సవాలు నిర్వహనికి ఎట్పాట్లు చేసి ఉంటే బాగుండేదని బాల్కొండ ప్రజానికం అనుకుంటున్నారు.

తలుపులు మూసి సమావేశమా

గ్రామ పంచాయయతి సమావేశం మంగళవారం ఉదయం సమావేశపు హాలు తలుపులు మూసి సమావేశం ఎందుకు ఏర్పాటు చేసారని

గ్రామంలో మొరం, స్కూల్ గ్రౌండ్ లో బ్రతుకమ్మ ఉచ్చవాలు ఎవరిని అడిగి నిర్వహించారని అనేక మంది సభ్యులు సర్పంచ్, ఉప సర్పంచ్ ను నిలదీశారని తెలుస్తుంది.

బాల్కొండ ఏమైనా తీవ్ర వాద కేంద్రమా ?

గ్రామ పంచాయతీ సమావేశం హాలు ముందు గ్రామ పంచాయతీ సిబ్బందితో కాపలాగా ఎందుకు ఉంచారని

బాల్కొండ ఏమైనా తీవ్ర వాద కేంద్రమా ? అని ప్రజలు పోరులు

ప్రశ్నిస్తున్నారు.

పాత గేట్ కు కలరా ?

గ్రామ పంచాయతి ఎన్నికలు కాగానే పూర్వం నుండి ఉన్న ప్రధాన ఐరన్ గేట్ కు కలర్ పూసి కొత్త గేట్ కొన్నట్లు రికార్డు ఎలా చేసారని స్థానిక ప్రజలు పోరులు సీనియర్ సిటిజన్స్ యువకులు ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా బాల్కొండ గ్రామ పంచాయతీ తీరు " ఉప్పర్ షేర్వాని అందర్ పారేశాని " లా ఉందని ప్రజానీకం నవ్వు కుంటున్నారు.

ముధోల్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

బోరిగం సర్పంచ్ కల్లెడ కిష్టయ్య డిమాండ్

ముధోల్ :అక్టోబర్ 28:విజన్ ఆంధ్ర: ముధోల్: ముధోల్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి, పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బోరిగం గ్రామ సర్పంచ్ కల్లెడ కిష్టయ్య డిమాండ్ చేశారు. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతులు ప్రకృతి వైపరీత్యాలు, వర్షాభావ పరిస్థితుల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.రైతులు పంటల సాగు కోసం పెట్టుబడులు పెట్టి అప్పులు చేస్తున్నప్పటికీ, ఆశించిన స్థాయిలో దిగుబడులు రాక ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పరిస్థితిని ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని ముధోల్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కోరారు.పంట నష్టాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, నష్టపోయిన రైతులను గుర్తించి తగిన పరిహారం అందించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందించి, వ్యవసాయ రంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని బోరిగం సర్పంచ్ కల్లెడ కిష్టయ్య కోరారు.

కలమడుగు గ్రామంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

జన్నారం, అక్టోబర్ 28)విజన్ ఆంధ్ర) : తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. జన్నారం మండలంలోని కలమడుగు గ్రామంలో బుధవారం రోజున తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ కుమా ర్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకులో ఇన్సూరెన్స్ రుణాలు పొందడం, తీసు కున్న రుణాలను సక్రమంగా చెల్లించే విధానం ద్వా రా కలిగే ప్రయోజనాలు అంతేకాకుండా బ్యాంకు కల్పిస్తున్న పలు సౌకర్యాలను ప్రజలకు వివరిస్తూ ఆన్ లైన మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఓటిపి లు షేర్ చేయడం గాని లింకులను ఓపెన్ చేయడం లాంటి వాటికి దూరంగా ఉండాలని సూ చించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బొంతల మల్లేష్ , లింగన్న విష్ణుమూర్తి, గౌరయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ యస్.టి కమిషన్ సభ్యులు శ్రీ జాటోతు హుస్సేన్ నాయక్ గారిని మర్యాద పూర్వకంగా కలిసిన నిజామాబాద్ పోలీస్ కమిషనర్

నిజామాబాద్ అక్టోబర్28:(విజన్ ఆంధ్ర) నిజామాబాద్ బుధవారం నాడు జిల్లా పర్యటన నేపథ్యంలో ఐ.డి.ఓ.సి నందు జాతీయ యస్.టి కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ గారిని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్ పువ్వులమొక్క అందజేసి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ

భిక్కనూరు, అక్టోబర్ 28 (విజన్ ఆంధ్ర) : భిక్కనూరు మండల కేంద్రంలోని శ్రీరామ్ నగర్ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారుడు గంధం సురేష్ నూతన గృహ నిర్మాణానికి బుధవారం భూమిపూజ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బల్యాల రేఖ సుదర్శన్, ఉపసర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొని ఇంటి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.

ఈ సందర్భంగా సర్పంచ్ బల్యాల రేఖ సుదర్శన్ మాట్లాడుతూ.. అర్హులైన పేదలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. సొంత ఇల్లు ప్రతి పేద కుటుంబానికి భరోసా కల్పిస్తుందని పేర్కొన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ఇంటి నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టి సకాలంలో పూర్తి చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గంగల భూమయ్య, ఆలయ కమిటీ చైర్మన్ తాటిపాముల లింబద్రి, నాయకులు అందే దయాకర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, నీల అంజయ్య, నర్ముల రామచంద్రం, ఉప్పరి సాయిలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనా రాథోడ్ ప్రణీత్

బోథ్. అక్టోబర్ 28. విజన్ ఆంధ్ర :ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం బూతాయి గ్రామానికి చెందిన రాథోడ్ ప్రణీత్ జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో అక్టోబర్ 2 నుంచి 5వ తేదీ వరకు నిర్వహించిన 52వ జూనియర్ బాలుర రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో ఆదిలాబాద్ జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించిన రాథోడ్ ప్రణీత్ తన ప్రతిభను చాటుకున్నాడు. ఈ పోటీల్లో కనబరిచిన ప్రతిభ ఆధారంగా బిహార్ రాష్ట్రంలోని పాటలీపుత్ర స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నవంబర్ 1 నుంచి 4వ తేదీ వరకు జరగనున్న జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున పాల్గొనేందుకు ప్రణీత్ ఎంపికయ్యాడు. కాగా జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఉప్పం రఘుపతి, కార్యదర్శి జాబడే రాష్ట్రపాల్‌తో పాటు అసోసియేషన్ బాధ్యులు, క్రీడాభిమానులు, క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు. జాతీయస్థాయి పోటీల్లో ప్రణీత్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్రానికి, ఆదిలాబాద్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

అక్కన్నపేట మండల రజక సంఘ అధ్యక్షుడిగా రఘుపతి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 28 : సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం రజక సంఘం ఎన్నికలు బుధవారం రోజున రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ గణేష్, జిల్లా అధ్యక్షుడు ఐలయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ధీటి రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా అంతకపేట గ్రామానికి చెందిన జంగపల్లి రఘుపతి మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా ఊళ్లెంగుల రాజు, ప్రధాన కార్యదర్శిగా తంగళ్ళపల్లి పరుశురాములు, కార్యదర్శిగా కొలిపాక అశోక్, కోశాధికారిగా వంగపల్లి రాజు, ప్రచార కార్యదర్శిగా పాంద్రాల మోహన్ బాబు, కార్యవర్గ సభ్యులుగా బందారం రమేష్, వంగపల్లి సమ్మయ్య, తంగళ్ళపల్లి రమేష్,కొలుగూరి అజయ్, కోలిపాక రమేష్, జంగపల్లి రాజశేఖర్, కొలుగూరి కుమార్, నాంపల్లి పోచయ్య, గంపల బాలయ్య, జంగపల్లి రవీందర్ పరుశురాములు ఎన్నికయ్యారు.ఎన్నికైన వారికి రాష్ట్ర, జిల్లా నాయకులు నియామక పత్రాలు అందజేసి మాట్లాడుతూ..రాష్ట్రంలో రజకులు అనేక రంగాల్లో వెనుకబడి పోతున్నారని అన్నారు. కులావృత్తి చేసుకునే రజకులపై



అనేక దాడులు జరుగుతున్నాయని, ముఖ్యంగా మహిళలు ఇండ్లలో పనిచేసే సమయంలో అఘాయిత్యాలు చేస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా బీసీ-ఏలో రజకులతో పాటు 56 కులాలు ఉన్నాయని, వీరంతా సంచార జాతులని, ఇప్పుడిప్పుడే చదువుకొని ముందుకు వస్తున్న వీరు అంబేద్కర్ అందించిన రిజర్వేషన్ అనుభవిస్తూ ఉన్నారని అన్నారు.ఇలా వెనుకబడిన జాతులు ఉన్న బీసీ-ఏలో,ఆర్థికంగా సామాజికంగా, రాజకీయంగా బలంగా ఉన్న ముదిరాజులను కలుపుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం దారుణమని అన్నారు.ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన పండుగ సాయన్న జయంతిలో ఈ విషయాన్ని రేవంత్ రెడ్డి ప్రస్తావించారని, వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని హెచ్చరించారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా 36లక్షలకు పైగా బీసీ-ఏ లో కొనసాగుతున్న సంచార జాతులమంతా ఒక్కటై తిరుగుబాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రజక సంఘం నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

లకుడారం గ్రామ హైస్కూల్‌లో రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణం పూర్తి

కుకునూరుపల్లి, అక్టోబర్ 28,విజన్ ఆంధ్ర : మండల పరిధిలోని లకుడారం ఉన్నత పాఠశాలలో వర్షపు నీటిని ఒడిసిపట్టి, భూగర్భ జలాలను పెంపొందించే లక్ష్యంతో చేపట్టిన రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. గ్రామ సర్పంచ్ శిల్ప నర్సింలు ఆధ్వర్యంలో ఈ నిర్మాణాన్ని పూర్తి చేశారు. వర్షపు నీరు వృథా కాకుండా భూమిలోకి ఇంకేలా చేయడం ద్వారా భూగర్భ జలాల పెంపునకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని సర్పంచ్ తెలిపారు. నీటి సంరక్షణపై అవగాహన పెంపొందించడంతో పాటు, పర్యావరణ పరిరక్షణకు ఈ నిర్మాణం దోహదపడుతుందని, గ్రామ అభివృద్ధితో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ శిల్ప నర్సింలు పేర్కొన్నారు.

కాంగ్రెస్ నేతల చేతగానితనం వల్లే భిక్షాటన.

రూరల్ ఎమ్మెల్యే బహిరంగ చర్చకు సిద్ధమేనా.

భూపతి రెడ్డి పై మండిపడ్డ బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి.

నిజామాబాద్ అక్టోబర్28:(విజన్ ఆంధ్ర) : జిల్లాలో అభివృద్ధి నిధులు సాధించడంలో కాంగ్రెస్ నేతల చేతకానితనం వల్లే ఎంపీ అరవింద్ బిక్షటన చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి ఆరోపించారు. ఈ మేరకు గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పై మండిపడ్డారు. మాధవ నగర్ ఆర్ఓబికి తొమ్మిది కోట్ల ఫైనాన్స్ క్లియరెన్స్ సాధించడం సాధ్యం కాక ఎంపీ అరవింద్ పై ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు. నీ సవాల్ ను స్వీకరిస్తున్నామని నవంబర్ రెండు లోపు బహిరంగ చర్చకు తాము సిద్ధమేనని స్థలం ఎక్కడ అనేది మీరే నిర్ణయించాలని ఆయన సవాల్ విసిరారు. ఇసుక క్వారీలు, ఇటుక బట్టీలు, సొసైటీ చైర్మన్ ల నియామకానికి లక్షల రూపాయలు దండుకుంటున్న భూపతి రెడ్డి ఎంపీని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. ఆర్ఓబి కి నిధులు సాధించే దమ్ము లేకపోవడం వల్లే ఎంపీ అరవింద్ భిక్షాటన చేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. కనీసం పసుపు బోర్డుకు స్థలం కేటాయించకపోవడం నీ చేతకానితనానికి నిలువెత్తు నిదర్శనం అన్నారు. గతంలో బాజిరెడ్డి గోవర్ధన్ అందిన కాడికి దండుకున్నారని ప్రస్తుతం అదే పంతాను మీరు కొనసాగిస్తున్నారని భూపతిరెడ్డి పై విరుచుకుపడ్డారు. ఖబర్దార్ భూపతి రెడ్డి ఎంపీని మరోసారి విమర్శిస్తే బిజెపి నాయకుల సత్తా ఏందో చూస్తావని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో 119 మంది ఎమ్మెల్యేలలో నంబర్ వన్ చేతగాని ఎమ్మెల్యేగా భూపతిరెడ్డి మిగిలిపోయారని ఆయన దుయ్యబట్టారు. గతంలో ఎమ్మెల్యే టికెట్ కోసం బీజేపీ లో చేరేందుకు ఢిల్లీలో ఎవరి కాళ్లు పట్టుకున్నావో అందరికీ తెలుసు అన్నారు. భూపతి రెడ్డి నిర్లక్ష్యంతో మాధవ నగర్ రోడ్డు ఉయ్యాల జంపాల లాగా మారిందని, ప్రజలు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దాని గురించి పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. తాను విసిరిన సవాల్ కు సిద్ధంగా లేకపోతే అన్ని మూసుకొని ఇంట్లో కూర్చోవాలని హితవు పలికారు. రూరల్ నియోజకవర్గం లో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటి గురించి పట్టించుకోకుండా అభివృద్ధి నిధుల కోసం పాటుపడుతున్న వారిని విమర్శించడం సరైంది కాదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ నాయకులు ఎర్రం సుధీర్, బొబ్బిలి వేణు, ఇప్పకాయల కిషోర్, జగదీష్ కులకర్ణి, పద్మా రెడ్డి, చింతకాయల రాజేందర్, ఆమందు విజయ్, ధ్యారంగుల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ తుఫాన్ ముప్పు.. ఇంకా బాగుపడని రహదారి!

-ఏడాది గడిచినా గట్ల నర్సింగాపూర్
-కొత్తకొండ రోడ్డుకు మోక్షమెప్పుడు?
-గత అనుభవం నుంచి పాఠాలు నేర్వని అధికారులు..
-మళ్లీ రాకపోకలు నిలిచిపోతాయా?

భీమదేవరపల్లి, అక్టోబర్ 28(విజన్ ఆంధ్ర) : గతేడాది అక్టోబర్ 29న ముంతె తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో తీవ్ర నష్టం వాటిల్లింది. భారీ వర్షాల కారణంగా మండలంలోని పలు రహదారులు కొట్టుకుపోగా, గట్ల నర్సింగాపూర్ నుంచి కొత్తకొండకు వెళ్లే రహదారి సైతం దెబ్బతిన్నది. అయితే ఏడాది గడిచినా ఈ రహదారికి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

శిథిలాలు తొలగించలేదు.. మట్టిరోడ్డే దిక్కు!

తుఫాన్ ధాటికి దెబ్బతిన్న రహదారిపై కనీసం శిథిలాలను కూడా పూర్తిస్థాయిలో తొలగించలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేసిన మట్టిరోడ్డే ప్రస్తుతం ప్రధాన రహదారిగా మారింది. గత ఏడాది నుంచి ఇప్పటివరకు శాశ్వత రహదారి నిర్మాణం పూర్తికాకపోవడంతో గ్రామస్థులు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారి నిర్మాణానికి బడ్జెట్ కేటాయింపులు జరిగినట్లు చెబుతున్నప్పటికీ, పనులు మాత్రం క్షేత్రస్థాయిలో కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. రహదారి కోసం పోసిన కంకర కూడా మాయమవుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు.

మళ్లీ తుఫాన్.. మళ్లీ అదే కష్టాలా?

ఈ ఏడాది ఇప్పటివరకు పెద్దగా వర్షాలు లేకపోవడంతో ఈ మార్గంలో రాకపోకలు కొంతవరకు సజావుగా సాగాయి. అయితే తాజాగా ఆర్నాబ్ తుఫాన్ ప్రభావం ప్రారంభమవడంతో గ్రామస్థుల్లో మళ్లీ ఆందోళన మొదలైంది. భారీ వర్షాలు కురిస్తే మట్టిరోడ్డు దెబ్బతిని, గట్ల నర్సింగాపూర్ నుంచి కొత్తకొండకు రాకపోకలు నిలిచిపోయే ప్రమాదం ఉందని ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారా?

గత ఏడాది ఎదురైన ఇబ్బందులు మళ్లీ పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. రహదారి నిర్మాణానికి కేటాయించిన నిధుల వివరాలను వెల్లడించడంతోపాటు, పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నారు. తుఫాన్ ప్రభావం తీవ్రతరం కాకముందే రహదారిని పునరుద్ధరించి, గ్రామస్థుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు.

ఏడాది గడిచినా రహదారికి శాశ్వత పరిష్కారం చూపని అధికారులు.. మరోసారి వర్షాలు కురిస్తే ప్రజల రాకపోకలకు భరోసా ఎవరు? అన్న ప్రశ్న ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

పుల్కల్ కస్తూర్బా పాఠశాల ట్రంకు పెట్టెల విక్రయంలో కొత్త కోణం..

- పుల్కల్ కస్తూర్బా పాఠశాల ట్రంకు పెట్టెల విక్రయంలో కొత్త కోణం.. అధికారుల తీరుపై అనుమానాలు
- విక్రయించిన తర్వాత తీర్మానం చేసినట్లు ఆరోపణలు
- వార్తలు ప్రచురితమైన తర్వాతే ఖాతాలో నగదు జమ?
- 12 ఏళ్లుగా ఒకేచోట విధులు నిర్వహిస్తున్న ప్రత్యేక అధికారి
- ఈ వ్యవహారంలో కీలక పాత్ర ఎవరిది?

చౌటకూర్, అక్టోబర్ 28 (విజన్ ఆంధ్ర): - సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ట్రంకు పెట్టెల విక్రయ వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతూ వివాదాస్పదంగా మారుతోంది. పాఠశాలలోని పాత సామగ్రి విక్రయానికి సంబంధించి వెలుగులోకి వస్తున్న వివరాలు పలు అనుమానాలకు తావిస్తున్నాయి. ముఖ్యంగా విక్రయ ప్రక్రియ, తీర్మానం, నగదు జమ విషయంలో అధికారుల వ్యవహారశైలిపై ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ఈనెల 26వ తేదీన మధ్యాహ్నం 3 గంటల సమయంలో ట్రంకు పెట్టెలను విక్రయించినట్లు సమాచారం. అయితే, ఇందుకు సంబంధించిన తీర్మానాన్ని అదే రోజు సాయంత్రం 7.30 గంటలకు చేసినట్లు చూపించడం చర్చనీయాంశంగా మారింది. ముందుగా విక్రయాలు నిర్వహించి, ఆ తర్వాత తీర్మానం చేసినట్లు కనిపిస్తుండటంతో అసలు నిబంధనల ప్రకారం ప్రక్రియ జరిగిందా లేదా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

మరోవైపు, ట్రంకు పెట్టెల విక్రయానికి సంబంధించిన నగదును వార్తలు ప్రచురితమైన తర్వాత ఈనెల 28వ తేదీ ఉదయం అమ్మ ఆదర్శ పాఠశాల ఖాతాలో జమ చేసినట్లు అధికారులు వివరణ ఇచ్చారు. విక్రయించిన రోజే నగదు ఎందుకు జమ చేయలేదు? తీర్మానం విక్రయానికి ముందే ఎందుకు చేయలేదు? ఈ వ్యవహారంలో నిర్ణయం తీసుకున్నది ఎవరు? పాఠశాలలో కీలక పాత్ర పోషించిన అధికారులు లేదా ఇతరులెవరైనా ఉన్నారా? అనే ప్రశ్నలు స్థానికంగా చర్చకు దారితీస్తున్నాయి.

12 ఏళ్లుగా ఒకేచోట విధులు నిర్వహణపై చర్చ

పాఠశాల ప్రత్యేక అధికారి (ఎస్ఓ) ఇందిర గత 12 సంవత్సరాలుగా ఒకే పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారనే అంశం కూడా ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. దీర్ఘకాలంగా ఒకే చోట విధులు నిర్వహించడం వల్ల పర్యవేక్షణలో ఏమైనా లోపాలు ఏర్పడ్డాయా? పాఠశాల నిర్వహణపై సంబంధిత ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఎలా ఉంది? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రత్యేక అధికారి విధుల నిర్వహణపై సమగ్రంగా సమీక్షించాలని పలువురు కోరుతున్నారు.

విచారణ జరిపితేనే వాస్తవాలు వెలుగులోకి!

ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం, పాఠశాల అవసరాల కోసం కేటాయిస్తున్న నిధులు, పాఠశాల ఆస్తుల నిర్వహణలో పూర్తి పారదర్శకత ఉండాల్సిన అవసరం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు అభిప్రాయపడుతున్నారు. పత్రికల్లో కథనాలు ప్రచురితమైన తర్వాతే అధికారులు స్పందించడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి వ్యవహారాలు పునరావృతం కాకుండా ముందస్తు పర్యవేక్షణ చేపట్టాలని కోరుతున్నారు.

ట్రంకు పెట్టెల విక్రయానికి అనుమతులు ఉన్నాయా? విక్రయ ప్రక్రియ ఏ నిబంధనల ప్రకారం చేపట్టారు? తీర్మానం ఎప్పుడు చేశారు? నగదు ఆలస్యంగా ఎందుకు జమ చేశారు? అనే అంశాలపై జిల్లా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. విచారణలో బాధ్యులుగా తేలిన వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను రెగ్యులరైజ్ చెయ్యాలి

- బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జి కాదాసి రవీందర్

మంచిర్యాల (ప్రతినిధి) అక్టోబర్ 28 విజన్ ఆంధ్ర నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని గత 16 రోజుల నుండి మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద వివిధ క్యాడర్లకు చెందిన ఉద్యోగులు నిరాహార దీక్ష చేస్తున్నారు. దీక్ష శిబిరం వద్దకు విచ్చేసి, నిరాహార దీక్ష చేస్తున్న ఎన్.హెచ్.ఎం ఉద్యోగులకు సంఘీభావంగా దీక్షలో పాల్గొని, మద్దతు తెలిపిన బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు నిరహార దీక్ష చేస్తున్న ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను ఉద్దేశించి బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జి కాదాసి రవీందర్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రం లో వివిధ కెడర్ లో సేవలందిస్తున్న 17వేల మంది నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలన్నారు వీరి డిమాండ్ల పరిష్కారం అయ్యేవరకు బహుజన్ సమాజ్ పార్టీ మద్దతుగా ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, ఈసీ మెంబర్ సెట్టి ప్రవళిక, మంచిర్యాల నియోజకవర్గం ఇంచార్జి పెట్టం చంద్రశేఖర్, మంచిర్యాల నియోజకవర్గం అధ్యక్షులు బండారి రాజ్ కుమార్, చెన్నూర్ నియోజకవర్గం ఇంచార్జి దుర్గం గంగారాం, చెన్నూర్ నియోజకవర్గం అధ్యక్షులు గాజుల శంకర్, ఉపాధ్యక్షులు ఎండి మతిన్ ఖాన్, బెల్లంపల్లి నియోజకవర్గం అధ్యక్షులు దాగం శ్రీనివాస్, బాంసేఫ్ జిల్లా కన్వీనర్ సెట్టి శంకరయ్య, నాయకులు చింతల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వ మెడలు వంచుతాం

- మాజీ మంత్రి జోగు రామన్న
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిపై బీఆర్ఎస్ నేతల తీవ్ర ఆగ్రహం
- ఆదిలాబాద్‌లో 'రైతు గర్జన' వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ఆదిలాబాద్ అర్బన్, అక్టోబర్ 28 (విజన్ ఆంధ్ర): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరితో తెలంగాణ రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని, ఈ ప్రజా వ్యతిరేక విధానాలపై యావత్ సమాజం రైతులకు అండగా నిలవాలని మాజీ ఎంపీ బాల్క సుమన్ పిలుపునిచ్చారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో, మాజీ మంత్రి జోగు రామన్న నాయకత్వంలో ఆదిలాబాద్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న 'రైతు గర్జన' కార్యక్రమ ఏర్పాట్లను పార్టీ నేతలు పరిశీలించారు. ఈ నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరిన యువ నాయకుడు భార్గవ్ దేశ్‌పాండేలతో కలిసి నేతలు 'రైతు గర్జన' వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం డైట్ మైదానంలో నిర్వహించనున్న బహిరంగ సభ స్థలాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన మాజీ ఎంపీ బాల్క సుమన్.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టితో నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులు నేడు ఎల్‌నినో ప్రభావం ఉన్నప్పటికీ రైతులకు ఎంతో ఉ

పయోగపడుతున్నాయని స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్న అక్కసుతోనే కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ జలాలను ఆంధ్రాకు తరలిస్తూ రాష్ట్ర నీటి వనరులను వృధా చేస్తోందని ఆరోపించారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రయోజనం చేకూర్చేలా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'పంటలు వేయవద్దని, కరెంటు ఉండదని, నీళ్లు రావని' చెబుతూ రైతుల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది కేవలం ఎల్‌నినో ప్రభావంతో వచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వ చేతకాని విధానాల వల్ల ఏర్పడిన సంక్షోభమని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇకనైనా స్పందించి రైతుబంధు, రైతుబీమా, నాణ్యమైన విద్యుత్, ఎరువులు అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ రైతు సంక్షేమానికి పెద్దపీట వేసి అనేక పథకాలు అందించారని గుర్తుచేశారు. నేడు కాంగ్రెస్ పాలనలో రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నా, బాధిత కుటుంబాలను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. 'రైతు గర్జన' ద్వారా రైతన్నల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తామని స్పష్టం చేశారు. మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ.. ప్రాజెక్టుల్లో నిల్వ ఉన్న నీటిని ప్రణాళికాబద్ధంగా వినియోగిస్తే సాగునీటి సమస్యలను అధిగమించవచ్చని, ఇది కేసీఆర్ దూరదృష్టికి నిదర్శనమన్నారు. రైతుబీమా, రైతుబంధు అమలు, కౌలు రైతులకు రూ. 15 వేల ఆర్థిక సాయం, సకాలంలో ఎరువుల సరఫరా, రుణమాఫీ వంటి అంశాలపై ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తెస్తామని హెచ్చరించారు. రైతుల పక్షాన నిలబడి కాంగ్రెస్ ప్రభుత్వ మెడలు వంచుతామని స్పష్టం చేశారు. ఈ మొండి వైఖరిని ఎండగట్టేందుకు నిర్వహించనున్న 'రైతు గర్జన' బహిరంగ సభను రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అజయ్, కౌన్సిలర్ వెంకటేష్, అన్నెల వసంత్, సలీం, యూనిస్ అక్బాని, సాజిదుద్దీన్, మెట్టు ప్రసాద్, యాసం నర్సింగరావు, గంద్రత్ రమేష్, కుమ్రా రాజు, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి ప్రత్యేక తరగతుల పరిశీలన

-విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా పరీక్షలకు సిద్ధం కావాలి

దౌల్తాబాద్,అక్టోబర్ 28(విజన్ ఆంధ్ర): పదో తరగతి విద్యార్థులు ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికతో పరీక్షలకు సిద్ధం కావాలని మండల విద్యాధికారి గజ్జెల కనకరాజు సూచించారు. బుధవారం దౌల్తాబాద్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదో తరగతి ప్రత్యేక తరగతులను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆంగ్లం సబ్జెక్టుకు సంబంధించిన బోధనను పరిశీలించారు. ప్రత్యేక తరగతుల ద్వారా సిలబస్‌ను త్వరగా పూర్తి చేయడంతోపాటు ప్రతి అంశంపై విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ, ఆంగ్లంలో ప్రతి ఒక్కరూ మంచి మార్కులు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనిల్‌కుమార్, ఆంగ్ల ఉపాధ్యాయులు హరికృష్ణ, రవీందర్, ఉపాధ్యాయులు గోవర్ధన్‌రెడ్డి, విజయ్‌కృష్ణ, విష్ణుకుమార్, మనోహర్ పాల్గొన్నారు.

నియోజకవర్గం అభివృద్ధికి పెద్ద పీట : ఎమ్మెల్యే గాంధీ

(విజన్ ఆంధ్ర) అక్టోబర్ 29: నియోజకవర్గం అభివృద్ధికి ...వేస్తామని శేర్లింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరేకెపూడి ...పారు . ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని తులసి నగర్, ...ల్స్, గోవింద్ హోటల్, ఛత్రపతి శివాజీ నగర్, మహంకాళి ...రా నగర్ కాలనీలలో రూ.1 కోటి 18 లక్షల 80 వేల ... అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల ...పనులకు తాజా మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాస రావు తో కలిసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, మహిళా సోదరీమణులు , కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

చౌటకూర్ మండలంలో ఐదు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- ప్రజాప్రతినిధులు

చౌటకూర్ అక్టోబర్ 28 (విజన్ ఆంధ్ర): రైతులకు పండించిన వరి ధాన్యాన్ని విక్రయించేందుకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ప్రజాప్రతినిధులు సూచించారు.సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల పరిధిలోని వెండికోల్, తాడ్దాన్‌పల్లి, ఉప్పరిగూడెం, పోసానిపల్లి, బొమ్మారెడ్డిగూడెం గ్రామాల్లో మొత్తం ఐదు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. వీటిలో ఒకటి డీసీఎంఎస్ ఆధ్వర్యంలో, నాలుగు ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోడపట్ల గణేష్ మాట్లాడుతూ.. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని సూచించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు ధాన్యం విక్రయాల్లో పారదర్శకత ఉండేలా కొనుగోలు కేంద్రాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి , సంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు నందికంటి రామచంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు లక్ష్మి,మండలం కాంగ్రెస్ పార్టీ ఉ

పాధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, సర్పంచులు మల్లారెడ్డి, గోల్ల మల్లేశం, అంజమ్మ,సంధ్యా మల్లికార్జున్ గౌడ్,రేణుక బాలు రాజు, రాజశేఖర్, జైపాల్ నాయక్, ఉప సర్పంచ్ మౌలానా, మహేష్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు మక్సూద్ అలీ, యువజన అధ్యక్షుడు కాశీనాథ్, సంజయ్, శ్రీనివాసరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ జయరాం రెడ్డి, వెండి కోల్ రాములు, రాం రెడ్డి, మల్లేశం , ప్రభాకర్ రెడ్డి, మనవల్లి సుధాకర్, లక్ష్మణ్, సాజిత్, కుమ్మరి సాయిలు, గణేష్నాయక్ , సుధాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యం అందించాలి : శేరి సతీష్ రెడ్డి

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 29: పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి పట్టణ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి తెలిపారు. కూకట్ పల్లి కెపిహెచ్ బి కాలనీ లో డాక్టర్ రాంబాబు నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్లియా క్లినిక్ అండ్ ఫార్మసీని బుధవారం సతీష్ రెడ్డి అతిథిగా హాజరై ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కో..ఆర్డినేటర్ మేకల మైకేల్,ఉమ్మడి కెపిహెచ్ బి డివిజన్ మాజీ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్, కొమ్ము బాబు, శ్రీధర్ చారి, గిరి నాయుడు, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు కళ్యాణ్, వసంతనగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గా, నాగబాబు తదితర నాయకులు, మిత్రులు పాల్గొన్నారు.

వైద్యులు సమయపాలన పాటించాలి..

- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు
-ఎమ్మెల్యే పాయల్ శంకర్
- ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆకస్మిక తనిఖీ
- బయోమెట్రిక్ హాజరు, ఓపీ వార్డులను పరిశీలించిన ఎమ్మెల్యే
- ఎంత జీతం అడిగితే అంత ఇచ్చేలా జీవో తెచ్చినా తీరు మారకపోతే ఎలా అని ఆగ్రహం

ఆదిలాబాద్ అర్బన్, అక్టోబర్ 28 (విజన్ ఆంధ్ర): రిమ్స్ ఆస్పత్రిలో కొంతమంది వైద్యులు సమయానికి రావడం లేదని, వచ్చిన కొద్దిసేపటికే వెళ్లిపోతున్నారని వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ బుధవారం రిమ్స్ ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యులు సమయపాలన పాటించడం లేదన్న సమాచారంతో స్వయంగా రంగంలోకి దిగిన ఆయన.. ఆస్పత్రిలోని పలు విభాగాలను పరిశీలించి, అధికారులతో సమీక్ష నిర్వహించారు.

తొలుత రిమ్స్ డైరెక్టర్ చాంబర్‌కు వెళ్లిన ఎమ్మెల్యే.. వైద్యుల హాజరు రిజిస్టర్, సంతకాలు చేసే వేళల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం బయోమెట్రిక్ ద్వారా వైద్యుల రాకపోకల సమయ వివరాలను ఆరా తీశారు. అక్కడి నుంచి గైనీ వార్డుతో పాటు ఓపీ (ఔట్ పేషెంట్) విభాగాన్ని సందర్శించి వైద్యులతో మాట్లాడారు. రోగుల సంఖ్య, వారికి అందుతున్న చికిత్స గురించి వివరాలు తెలుసుకున్నారు. నేరుగా రోగుల వద్దకు వెళ్ళి వారి సమస్యలు, ఆస్పత్రిలో అందుతున్న వైద్యంపై ఆరా తీశారు. ఈ తనిఖీల్లో ఎమ్మెల్యే వెంట రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, బీజేపీ నాయకులు ఉన్నారు. అనంతరం మీడియాతో, ఆస్పత్రి సిబ్బందితో మాట్లాడిన ఎమ్మెల్యే పాయల్ శంకర్ వైద్యుల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "దేవుడి తర్వాత రూపమైన వైద్యులు, వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లాలో మానవతా దృక్పథంతో వ్యవహరించాలని ఎన్నోసార్లు కోరినా మార్పు రావడం లేదు. నెల క్రితం జరిగిన సమావేశంలో చేసిన సూచనలను ఎవరూ పట్టించుకోలేదు" అని మండిపడ్డారు. గాంధీ, ఉస్మానియా ఆస్పత్రుల తర్వాత అత్యధిక పేషెంట్ల లోడ్ ఉన్న ఆస్పత్రుల్లో రిమ్స్ ఒకటని పేర్కొన్నారు. కొంతమంది వైద్యులకు రిమ్స్‌లో ఉద్యోగం ఉంటుందని, కానీ వారి మొఖాలు మాత్రం ఆదిలాబాద్‌లో కనిపించవని, ఎక్కడ ఉంటారో కూడా తెలియదని, అయినప్పటికీ వారి ఖాతాల్లో క్రమం తప్పకుండా జీతాలు పడుతున్నాయని విమర్శించారు. వైద్యుల వేతనాలు సరిపోవడం లేదనే ఉద్దేశంతో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఆదిలాబాద్‌కోసం ప్రత్యేకంగా 'యూ కోట్ వీ పే' (మీరు ఎంత కోరితే అంత జీతం) జీవో తెచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఇంత చేసినా పరిస్థితి మారకపోతే ఎలా అని ప్రశ్నించారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్పొరేట్ ఆస్పత్రుల్లోనూ లేని వసతులను కల్పించేందుకు రూ. 150 కోట్లు విడుదల చేసి సూపర్ స్పెషలిటీ ఆస్పత్రిని నిర్మించిందని గుర్తుచేశారు. వైద్యులు ఎప్పుడూ అందుబాటులో లేకపోవడంతో పేద రోగులకు తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదన్నారు. ఇప్పటికైనా వైద్యులు తమ తీరు మార్చుకోవాలని, లేనిపక్షంలో ఉన్నతాధికారులకు మరియు ప్రభుత్వానికి కఠిన చర్యల కోసం సిఫార్సు చేస్తామని హెచ్చరించారు.

ఆరు నెలల్లోనే ప్రజాదరణ పొందాం

-రాథోడ్ బాపురావు

- ఈ నెల 30న ఇంద్రవెల్లిలో కవిత బహిరంగ సభ

- సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు పిలుపు

ఆదిలాబాద్ అర్బన్, అక్టోబర్ 28 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆవిర్భవించిన కేవలం ఆరు నెల కాలంలోనే ప్రజల ఆదరణ పొందిందని మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు పేర్కొన్నారు. ఆదిలాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ఆయన ఈ విషయాలు వెల్లడించారు. ఈ నెల 30వ తేదీన ఇంద్రవెల్లిలో నిర్వహించనున్న కవిత బహిరంగ సభకు ప్రజలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. తమ పార్టీపై కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. గత, ప్రస్తుత ప్రభుత్వాలు ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆయన విమర్శించారు. ఈ సమావేశంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్--2026 ప్రక్రియను గడువులోగా పూర్తి

- అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె.ఎల్.బి. హరిప్రియ

మహబూబ్‌నగర్, అక్టోబర్ 28, 2026: మహబూబ్‌నగర్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ), 75--జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్ఓ) జె.ఎల్.బి. హరిప్రియ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి, నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్--2026) పురోగతిని సమీక్షించారు.

ఈ సమావేశంలో జడ్చర్ల మండల డిప్యూటీ తహసీల్దార్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్, 75--జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

ఈ సందర్భంగా 28.10.2026 నాటికి ఎస్ఐఆర్--2026లో భాగంగా నోటీసుల పంపిణీ, విచారణల నిర్వహణ పురోగతిని ఈఆర్ఓ సమీక్షించారు. ఇప్పటివరకు 99.74 శాతం నోటీసుల పంపిణీ, 98 శాతం విచారణలు పూర్తయ్యాయని అధికారులు వివరించారు. మిగిలిన కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్దేశిత గడువులోగా విచారణలను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

అలాగే, ఏఈఆర్ఓల లాగిన్‌లలో పెండింగ్‌లో ఉన్న ఫారం--6, ఫారం--7, ఫారం--8 దరఖాస్తుల స్థితిగతులను సమీక్షించి, వాటిని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఆమోదించిన, తిరస్కరించిన దరఖాస్తుల జాబితాలను సిద్ధం చేసి, ప్రజల సమాచారార్థం నోటీసు బోర్డులపై ప్రదర్శించాలని, వాటి ప్రతులను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేయాలని సూచించారు. ఎస్ఐఆర్--2026కు సంబంధించిన సమాచారాన్ని,

కార్యకలాపాలను సక్రమంగా నమోదు చేసి, రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు స్పష్టం చేశారు.

సమావేశంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన అంశాలను పరిశీలించి, వారి సందేహాలను ఈఆర్ఓ నివృత్తి చేశారు. ఎస్ఐఆర్--2026లో భాగంగా నోటీసుల జారీ, విచారణల ప్రక్రియ 05.11.2026తో ముగియనున్నట్లు, తుది ఓటరు జాబితాను 09.11.2026న ప్రచురించనున్నట్లు తెలిపారు.

అర్హులైన ఓటర్లు విచారణలకు హాజరయ్యేలా, ఓటరు నమోదు ప్రక్రియలో పాల్గొనేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఈఆర్ఓ కోరారు. సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి, ఎస్ఐఆర్--2026 ప్రక్రియను నిర్ణీత గడువులోగా పారదర్శకంగా, సజావుగా పూర్తి చేయాలని సూచించారు.

పట్టభద్రుల ఎన్నికలో బి .ఆర్ ఎస్. అభ్యర్థిని గెలిపించండి

-పాలకుర్తి నియోజకవర్గ పట్టభద్రులు ఓటు హక్కు నమోదు చేసుకోండి.

-బూటకపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ .ఆరు గ్యారంటీల అమలుపై నిలదీత,

- రైతులు, మహిళలు, నిరుద్యోగులకు సమాధానం చెప్పాలి

- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

తొర్రూరు, డివిజన్.అక్టోబర్ 28 (విజన్ ఆంధ్ర) : కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నిక లో... ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాటి అమలు విషయంలో మాత్రం నిర్లక్ష్యం చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తీవ్ర విమర్శలు చేశారు. రైతులు, మహిళలు, నిరుద్యోగులు, పేద కుటుంబాలకు ఇచ్చిన హామీల మాటేమిటని ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మంగళవారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ప్రజలను ఆకట్టుకునేందుకు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని ఎర్రబెల్లి దయాకర్ రావు విమర్శించారు. రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఆర్థిక సహాయం, పింఛన్ల పెంపు, నిరుద్యోగులకు ఉద్యోగాలు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం.. ఆయా హామీల అమలుపై ప్రజలకు స్పష్టమైన లెక్కలు చెప్పాలని డిమాండ్ చేశారు. హామీలను నమ్మి ఓట్లు వేసిన ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

- రైతులకు ఇచ్చిన హామీలేవి?

రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పిన కాంగ్రెస్ పార్టీ.. రైతులకు ఇచ్చిన హామీల అమలులో చిత్తశుద్ధి చూపాలని ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సాగు ఖర్చులు పెరిగి రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో వారికి అండగా నిలవాల్సిన ప్రభుత్వం హామీల అమలుపై స్పష్టత ఇవ్వాలని కోరారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా పథకాల ప్రయోజనాలు అర్హులైన రైతులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల ఆశలను నీరుగార్చకుండా ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని హితవు పలికారు.

- మహిళలు, నిరుద్యోగుల ఆశలపై నీళ్లు!

మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తామని, పేద కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. వాటి అమలుపై ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. మరోవైపు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఎన్నికల ముందు యువతకు భరోసా ఇచ్చి, అధికారంలోకి వచ్చాక వారి సమస్యలను పట్టించుకోకపోవడం సరైన విధానం కాదని విమర్శించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేయాలని సూచించారు.

- పట్టభద్రుల ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మద్దతివ్వాలి..

రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతు పలకాలని ఎర్రబెల్లి దయాకర్ రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని, పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని సూచించారు. అర్హులైన పట్టభద్రులందరూ ఓటర్లుగా నమోదు చేసుకునేలా క్షేత్రస్థాయిలో కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, వాటి అమలు తీరుపై ప్రజలకు వివరించాలని, బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడం ప్రభుత్వ బాధ్యత అని ఎర్రబెల్లి దయాకర్ రావు స్పష్టం చేశారు. రైతులు, మహిళలు, నిరుద్యోగులు, పేద కుటుంబాల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీలతో పాటు ఇతర హామీల అమలుపై స్పష్టమైన వివరాలను ప్రజల ముందుంచాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలుపై సమాధానం చెప్పేలా బీఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యలపై పోరాటాన్ని కొనసాగిస్తుందని పార్టీ శ్రేణులు పేర్కొన్నాయి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పట్టభద్రులు పాల్గొన్నారు.

కష్టకాలంలో సర్కార్ చేయూత !

తెలంగాణ రేషన్ కార్డుదారులకు అదిరిపోయే గుడ్ న్యూస్!

- ఇక బియ్యం మాత్రమే కాదు, పప్పు
- నూనె - పంచదార - కారం కూడా సబ్సిడీపై!
- సర్కార్ సూపర్ ప్లాన్ రెడీ
- ఇంటి బడ్జెట్ కు లక్షలాది కుటుంబాలకు భారీ ఊరట!

తెలంగాణ స్టేట్ బ్యూరో, విజన్ ఆంధ్ర, అక్టోబర్ 28: తెలంగాణలోని లక్షలాది పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం తీపి కబురు అందించేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటివరకు నెలకు కేవలం బియ్యం మాత్రమే వచ్చే రేషన్ దుకాణంలో ఇకపై రోజూ వాడే నిత్యావసర సరుకులు మొత్తం సబ్సిడీ ధరకే అందించేందుకు సర్కార్ సూపర్ ప్లాన్ రూపొందిస్తోంది.

ధరల భారం తట్టుకోలేక తల్లడిల్లిపోతున్న ప్రతి కుటుంబానికి ఇది నిజమైన ఊరట కానుంది.

ఎల్‌నినో విపరీతం – వర్షాభావం, పంట నష్టం!

ఈ కష్టానికి కారణం ఎల్‌నినో (జుశ్రీ చీఅఅశీ) ప్రభావం. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. కావాల్సిన సమయంలో వర్షాలు పడకపోవడంతో పంటల దిగుబడి భారీగా తగ్గిపోయింది.

పొలాల్లో పంట లేకపోతే మార్కెట్ కు సరుకు ఎలా వస్తుంది? వచ్చినా ధర ఎలా తగ్గుతుంది? అందుకే ధరలు అందరి పరిధికి అందకుండా పోతున్నాయి.

బహిరంగ మార్కెట్ లో ధరలు ఆకాశాన్నంటుతున్నాయి!

వర్షాభావం వల్ల పంటల దిగుబడి తగ్గి సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి.

బహిరంగ మార్కెట్‌లో పరిస్థితి ఇలా ఉంది:

కందిపప్పు ధర రెట్టింపై, మధ్యతరగతి వారు పప్పు కొనాలంటేనే భయపడుతున్నారు. పామాయిల్, వంట నూనె ధరలు గరిష్ట స్థాయికి చేరి, నెలకు నూనె కోసమే వేల రూపాయలు పోతున్నాయి. పంచదార,గోధుమ పిండి ధరలు నెల నెలా పెరుగుతూనే ఉన్నాయి. చింతపండు, కారంపొడి వంటి నిత్య వంట సరుకులు కూడా మామూలు ధరకు దొరకడం లేదు

సామాన్యుడి ఇంటి బడ్జెట్ తలకిందులైంది!

ధరల పెరుగుదలతో సామాన్యుల ఇంటి బడ్జెట్ పూర్తిగా తలకిందులైపోతోంది. కూలీ పని చేసే కుటుంబం, చిన్న ఉద్యోగి కుటుంబం, రైతు కూలీ కుటుంబం – జీతం రాగానే సగం నిత్యావసరాలకే సరిపోయే దుస్థితి వచ్చింది.పిల్లలకు పాలు, చదువు, మందులు మాట దేవుడెరుగు, కనీసం రెండు పూటలా పప్పు, కూర వండుకోవడమే భారంగా మారింది.

ఈ పరిస్థితుల నుంచి పేద, మధ్యతరగతి ప్రజలను గట్టెక్కించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రజలపై ఆర్థిక భారం తగ్గించేందుకు కీలక సన్నాహాలు చేస్తోంది.

సర్కార్ సూపర్ ప్లాన్ – రేషన్ దుకాణంలోనే అన్నీ!

ఈ మహా సంకల్పంతో పౌరసరఫరాల శాఖ ఇప్పుడు సమగ్ర కార్యాచరణ రూపొందిస్తోంది.

దీని ప్రకారం రేషన్ దుకాణాల ద్వారా బియ్యంతో పాటు కింది నిత్యావసర సరుకులను అతి తక్కువ సబ్సిడీ ధరలకే పంపిణీ చేయనున్నారు.

సబ్సిడీపై ఇవ్వనున్న నిత్యావసరాల పూర్తి జాబితా:

కందిపప్పు – పప్పు లేనిదే పూట గడవదు, ప్రతి ఇంటికి అవసరం

– గోధుమ పిండి – చపాతీ, పూరీల కోసం ప్రతి ఇంట్లో నిత్యం వాడేది

– పంచదార – టీ నుంచి పిండివంటల వరకు, పండగలకు కూడా కావాలి – పామాయిల్ – వంట నూనె ధర భారం తగ్గితేనే ఇంటికి వెసులుబాటు

– చింతపండు – పులుసు, పచ్చడి లేనిదే భోజనం పూర్తి కాదు

– కారంపొడి – నిత్య వంటకు కీలకమైన మసాలా

– బియ్యం – ఇప్పటికే అందుతున్నది, యథావిధిగా కొనసాగుతుంది మార్కెట్ ధరకు, రేషన్ షాపు ధరకు మధ్య వచ్చే భారాన్ని ప్రభుత్వం సబ్సిడీ రూపంలో భరిస్తుంది. దీంతో పేద, మధ్యతరగతి ప్రజలకు నెలకు వేల రూపాయల వరకు ఆదా కానుంది.

ఎవరికి లాభం? రేషన్ కార్డు ఉంటే చాలు!

ఈ పథకం వల్ల లాభపడేది ఎవరు? రాష్ట్రంలోని లక్షలాది రేషన్ కార్డుదారుల కుటుంబాలే! రేషన్ కార్డు ఉంటే చాలు, నెల నెలా కావాల్సిన ముఖ్యమైన నిత్యావసరాలు దగ్గరలోని రేషన్ దుకాణంలోనే తక్కువ ధరకు లభించనున్నాయి. బహిరంగ మార్కెట్ ధరల భారం నుంచి ప్రజలకు నేరుగా ఉపశమనం లభించనుంది.

ప్రత్యేకంగా మహిళలకు, పిల్లలకు, వృద్ధులకు ఈ పథకం పెద్ద ఊరట కానుంది. ఇంటి ఖర్చు తగ్గితే, ఆ పొదుపు పిల్లల చదువు, ఆరోగ్యం కోసం వాడవచ్చు. ఒక రూపాయి ఆదా అయినా అది పేద కుటుంబానికి వెయ్యి రూపాయలతో సమానం.

పౌరసరఫరాల శాఖ కార్యాచరణ – నాణ్యతే ప్రామాణికం!

పౌరసరఫరాల శాఖ అధికారులు రేషన్ దుకాణాల ద్వారా సరుకుల సరఫరా, నిల్వ, పంపిణీ విధానంపై సమగ్ర కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. నాణ్యమైన సరుకులే సరఫరా చేయడం – నిర్దిష్ట సమయంలో పంపిణీ జరిగేలా చూడటం, – అవకతవకలు, అక్రమాలకు తావు లేకుండా పారదర్శక పంపిణీ. ఈ మూడు సూత్రాలతో ప్రభుత్వం ఈ ప్లాన్ ను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అధికారులు ఇప్పటికే సరుకుల సేకరణ, గోదాముల సిద్ధతపై పనిచేస్తున్నట్లు తెలుస్తోంది.

సీతారాంపేట గ్రామంలో రీసర్వే, అంగన్‌వాడీ, పాఠశాల, పంట పొలాలను పరిశీలించిన కలెక్టర్ ఖుష్బూ గుప్తా

- రీసర్వే పనులు త్వరగా పూర్తి చేయాలి
- గ్రామంలో పారిశుధ్యాన్ని మెరుగుపరచాలి

మహబూబ్‌నగర్ : చిన్నచింతకుంట మండలం సీతారాంపేట గ్రామంలో బుధవారం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పర్యటించి గ్రామంలో కొనసాగుతున్న భూ రీసర్వే పనులతోపాటు అంగన్‌వాడీ కేంద్రం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, పారిశుధ్య నిర్వహణ, పంట పొలాలను పరిశీలించారు. ఆయా విభాగాల పనితీరును సమీక్షించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.

రీసర్వే పనులు వేగవంతం చేయాలి

గ్రామంలో మొత్తం భూమి విస్తీర్ణం, ఇప్పటివరకు పూర్తయిన సర్వే, ఇంకా పెండింగ్‌లో ఉన్న భూమి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రీసర్వే పనులు అధిక శాతం పూర్తయ్యాయని అధికారులు వివరించగా, మిగిలిన భూమికి సంబంధించిన సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సర్వే ప్రక్రియలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వారికి అవసరమైన అవగాహన కల్పిస్తూ పనులు పూర్తి చేయాలని సూచించారు.

అంగన్‌వాడీ కేంద్రం, పాఠశాల తనిఖీ

అనంతరం గ్రామంలోని అద్దె భవనంలో రెండు గదులతో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. కేంద్రంలో సిబ్బంది, చిన్నారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర నిర్వహణకు అనువైన ప్రత్యామ్నాయ భవనాలు అందుబాటులో ఉన్నాయో లేదో పరిశీలించాలని అధికారులకు సూచించారు.

ప్రాథమిక పాఠశాలను సందర్శించి తరగతుల నిర్వహణ, విద్యార్థుల సంఖ్య, ఉపాధ్యాయుల హాజరు, మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతోపాటు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

పారిశుధ్య నిర్వహణపై అసంతృప్తి

గ్రామంలో పర్యటించిన కలెక్టర్ మురుగు కాలువల్లో చెత్త పేరుకుపోవడం, విచ్చలవిడిగా చెత్త వేయడం, కాలువల్లో వ్యర్థాలు పడేయడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గ్రామసభ నిర్వహించి, మండల పంచాయతీ అధికారుల సమన్వయంతో ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు.

పంటల సాగుపై రైతులకు సూచనలు

గ్రామంలోని పంట పొలాలను పరిశీలించిన కలెక్టర్ ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో సాగు వివరాలను వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులు సాగు చేస్తున్న పంటలు, కందుల సాగు అవకాశాలు, వర్షాల ప్రభావం, పంట దిగుబడిపై ఆరా తీశారు. రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక, సాగు విధానాలపై రైతులకు తగిన సూచనలు అందించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు.

దేవరకద్ర మండల పరిధిలో రహదారి పక్కన సాగు చేస్తున్న బంతిపూల తోటలను కూడా కలెక్టర్ పరిశీలించారు. బంతిపూల సాగు విధానం, పంట కాలం, సాగుకు సంబంధించిన వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు.

ఈ పర్యటనలో అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సాయి శివాని, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలోని పిల్లలమర్రి, కోయిల్‌సాగర్ తదితర పర్యాటక ప్రాంతాలలో పర్యాటక అభివృద్ధి పనులు వేగవంత చేయాలి

మహబూబ్‌నగర్ : జిల్లాలోని పిల్లలమర్రి, కోయిల్‌సాగర్ తదితర పర్యాటక ప్రాంతాలలో పర్యాటక అభివృద్ధి పనులు వేగవంత చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు. జిల్లా లో మయూరి పార్క్,ఇతర పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక ప్రకారం రూపొందించి, అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల మర్రి లో, కోయిల్ సాగర్‌లో పర్యాటక అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్షించారు.

పిల్లలమర్రి ప్రాంతంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, జంతు ప్రదర్శనశాల, చేపల అక్వేరియం నిర్వహణ, సైన్స్ మ్యూజియం ఏర్పాటు, ఇతర పర్యాటక సౌకర్యాల మెరుగుదలపై సమీక్షించారు.

పిల్లలమర్రిలో ఏర్పాటు చేయనున్న జంతు ప్రదర్శనశాల అభివృద్ధికి, అందుకు అవసరమైన సాంకేతిక అంశాలపై నిపుణులను సంప్రదించి ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. అక్వేరియంలోని చేపలకు అవసరమైన ఆక్సిజన్ సరఫరా, నీటి నిర్వహణ, చేపల సంరక్షణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

అలాగే పిల్లలమర్రి పర్యాటక ప్రాంత ప్రవేశ ద్వారం వద్ద ఆర్చీ నిర్మాణానికి సంబంధించిన అంచనాలను వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా రూపొందించి, అవసరమైన వివరాలతో సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

మయూరి పార్కులో ఐకేపీ మహిళా శక్తి క్యాంటీన్ నిర్వహణకు సంబంధించి డీఆర్‌డీఓ ద్వారా ప్రతిపాదనలు పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. మయూరి పార్కుతో పాటు ఇతర పర్యాటక ప్రాంతాల్లో సందర్శకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన, ప్రతిపాదించిన పర్యాటక అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. అలాగే కోయిల్‌సాగర్ వద్ద ఇప్పటికే మంజూరైన అభివృద్ధి పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియను నీటి పారుదల శాఖ, విద్యా సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ (ఈ.డబ్లు. ఐ.సి) అధికారులతో సంప్రదించి వెంటనే ప్రారంభించి, పనులను త్వరితగతిన చేపట్టాలని ఆదేశించారు.

నీటిపారుదల శాఖ అధికారులు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ పనులను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.

పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి సంబంధించి ప్రతి శాఖ స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. చేపట్టాల్సిన పనుల అంచనాలు, అవసరమైన నిధులు, అమలు చేయాల్సిన చర్యల వివరాలతో సమగ్ర ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. జడ్చర్ల లో టూరిజం ప్లాజా ఏర్పాటుకు, కోయిలకొండ మండలలో రామకొండ ప్రాంతంలో పర్యాటక అభివృద్ధికి ప్రతిపాదనలను రాష్ట్ర టూరిజం డైరెక్టర్ కు పంపినట్టు టూరిజం శాఖ అధికారి కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎ. నిర్మల, జిల్లా అటవీ అధికారి నవీన్ రెడ్డి, జిల్లా పర్యాటక, క్రీడల శాఖ అధికారి రాజశేఖర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

రైతులకు ఇచ్చే నష్టపరిహారం ఎంతో వెంటనే స్పష్టం చేయాలి

- మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ డిమాండ్

- కేవలం కాగితాలకే పరిమితమైన ప్రకటనలతో అన్నదాతల కడుపు నిండదు

-ఎకరాకు ఎంత పరిహారం ఇస్తారో నిర్దిష్టమైన విధివిధానాలు విడుదల చేయాలి

-వరి, పత్తి పంట నష్టపోయిన ప్రతి రైతుకూ ఎకరాకు 20,000 తక్షణ సహాయం అందించాలి.

- కౌలు రైతులకు పరిహారం, రుణాల రీషెడ్యూల్‌పై తక్షణమే ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి.



మెదక్ /రేగోడ్ అక్టోబర్ 28(విజన్ ఆంధ్ర): మెదక్ జిల్లాలోని రేగోడ్,టేక్మాల్,అల్లాదుర్గం మండలాలను కూడా కరువు మండలాలుగా వెంటనే ప్రభుత్వం ప్రకటించాలని అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ పోరాటాలు, ప్రజాక్షేత్రంలో రైతుల తిరుగుబాటుకు తలొగ్గి ప్రభుత్వం సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గంలోని ఐదు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడం మంచిదే.. కానీ కేవలం జీవోలు, ప్రకటనలతో రైతుల ఆకలి తీరదు, వారి సమస్యలు పరిష్కారం కావు. కరవు మండలాలుగా ప్రకటించిన ప్రాంతాల్లోని రైతులకు ప్రభుత్వం ఎలాంటి నష్టపరిహారం చెల్లిస్తుందో, ఎప్పటిలోగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తుందో వెంటనే స్పష్టం చేయాలి" అని ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వానికి పలు కీలక ప్రశ్నలు, డిమాండ్లు సంధించారు.

"కరవు మండలాలుగా ప్రకటించామని చేతులు దులుపుకుంటే సరిపోదు. సాగునీరు, విద్యుత్ అందక పెట్టుబడులు పెట్టి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఇచ్చే ఊరట ఏమిటి..? పంట నష్టాన్ని ఏ ప్రాతిపదికన అంచనా వేస్తారు..? ఎకరాకు ఎంత నష్టపరిహారం ఇస్తారు..? అనే విషయాలపై ప్రభుత్వం వద్ద ఎలాంటి రోడ్‌మ్యాప్ లేదు. రైతులను మభ్యపెట్టే ప్రయత్నాలు మానుకుని, తక్షణమే కరవు సహాయక చర్యల విధివిధానాలను విడుదల చేయాలి,అలాగే ఇదే నియోజకవర్గ పరిధిలోని మెదక్ జిల్లాకు చెందిన రేగోడ్, టేక్మాల్, అల్లాదుర్గం మండలాలను విస్మరించడం అత్యంత దుర్మార్గం. ఈ మూడు మండలాల్లోనూ వరి,పత్తి పంటలు ఎండిపోయి రైతులు తీవ్ర నష్టాల్లో కూరుకుపోయారు. వారి ఆవేదనను, నష్టాన్ని ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడం ముమ్మాటికీ వివక్షే. ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని సమీక్షించుకుని రేగోడ్, టేక్మాల్, అల్లాదుర్గం మండలాలను కూడా తక్షణమే కరవు మండలాలుగా ప్రకటించాలని అన్నారు.

పోలీస్ అమరుల జ్ఞపకార్థం మెగా రక్తదానం శిబిరం

-లిఅన్ని ధానాల కన్నా రక్తదానం మిన్న

-లిమానవ సేవయే - మాధవ సేవా

-లి45 వ సారి రక్తదానం చేసిన విజన్ ఆంధ్ర జర్నలిస్ట్ శాంరాయినోళ్ళ సంతోష్ రావు

-లిఅభినందించిన డీఎస్పీ ప్రసన్న కుమార్

మెదక్ /రేగోడ్ అక్టోబర్ 28 (విజన్ ఆంధ్ర) : అన్ని ధానాల కన్నా రక్తదానం మిన్న అని సామాజిక సేవకులు, ఉత్తమ రక్త దాత విజన్ ఆంధ్ర జర్నలిస్ట్ శాంరాయినోళ్ళ సంతోష్ రావు అన్నారు. బుధవారం రోజున మెదక్ డీఎస్పి కార్యాలయంలో పోలీస్ అమరవీరుల స్మారకార్థం నిర్వహించిన మెగా రక్త దాన శిబిరంలో పాల్గొని 45 వ సారి రక్త దానం చేయడం సంతోషంగా ఉందని,సామాజిక సేవా కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా యువత ముందుకు వచ్చి పాల్గొనాలని యువతకు సామాజిక సేవకులు శాంరాయినోళ్ళ సంతోష్ రావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మెదక్ డీస్పీ ప్రసన్న కుమార్ 45 వ సారి రక్తదానం చేసిన సంతోషం రావు ను అభినందించారు. అమరులైన పోలీసులకు ఘనంగా నివాళు ళ అర్పిస్తూ వారి త్యాగాలను స్మరిస్తూ రక్త దాన శిబిరం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. మానవ సేవయే - మాధవ సేవా కాబట్టి మానవత్వంతో ప్రతి ఒక్కరు అలోచించి యువత రక్త దానం చేయాలని అన్నారు. అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న అని ఆపదలో ఉన్న వారిని రక్తదానం చేసి ఆదుకోవడం మంచి అనుభూతి కలిగిస్తుంది అని తెలిపారు. ఆర్.ఇటక్యాల మాజీ సర్పంచ్ సుంకే రమేష్ 8వ సారి ,ఎస్సై పోచయ్య 5వ సారి, సిందోల్ గ్రామ యువత లాజర్, వారి మిత్రులు రక్తదానం చేశారు. ఎవరికైన ఆపదలో రక్తం కావాలంటే నారాయణఖేడ్ బ్లడ్ డోనార్స్ 79898 94520,900-060-9649,9963104353 నెంబర్లకు సంప్రదిస్తే వారికీ తమ వంతుగా సహాయం చేస్తామని తెలిపారు.

మంచిర్యాలలో శాంతి భద్రతలు పూర్తిగా ఓం శాంతి అయిపోయింది

మంచిర్యాలలో లా అండ్ ఆర్డర్ గాడిలో పెట్టాలంటే.

- మంచిర్యాలకి కొత్త యంగ్ గ్రూప్ ఆఫీసర్ కావాలి.

-బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్

మంచిర్యాల (ప్రతినిధి) అక్టోబర్ 28 విజన్ ఆంధ్ర మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు నివాసంలో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ మాట్లాడుతూ మంచిర్యాలలో శాంతి భద్రతలు ఓం శాంతి అయిపోయాయని మంచిర్యాలలో కొద్ది రోజులుగా జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే, అధికార పార్టీ నాయకులే తిన్నది అరగక వాళ్లలో వాళ్లు కొట్టుకుంటూ మొత్తం ఈ ప్రాంతాన్ని సర్వనాశనం చేస్తున్నారు. ఇక పోలీసులు కళ్ళుండి కూడా చూడలేకపోతున్నారు.ప్రేమ్ సాగర్ రావు ఎమ్మెల్యేగా గెలిచిన రోజు నుంచి మొదలైంది. అదే రోజు పాత మంచిర్యాలలో ప్రేమ్ సాగర్ రావు మనుషులతో టీఆర్ఎస్ నాయకులను కొట్టించిన దగ్గర నుంచి, నిన్న మళ్ళీ అదే పాత మంచిర్యాలలో ఒకరి ఇంట్లోకి దూరి దౌర్జన్యం చేసే వరకు ఇదే నడుస్తోంది.ఎమ్మెల్యే మూడు సంవత్సరాలు వెనక్కి తిరిగి చూస్తే చేసింది ఏంటి? అందర్నీ కొట్టడం, కేసులు పెట్టడం, గుండాయిజాన్ని, రౌడీయిజాన్ని పెంచి పోషించడం.ఎమ్మెల్యే ఏ స్థాయికి దిగజారాడు అంటే, సద్దుల బతుకమ్మ రోజు తాళ్లపేటలో గొడవ జరుగుతుంటే, మేద రిపేట వరకు పోయి తాళ్లపేటకు పోయే ధైర్యం లేక తన వర్గం నాయకులను పంపించడం. దెబ్బలు తినేవాళ్ళకు దసరా రోజు తాళ్లపేటకు వస్తా అని ప్రోగ్రాం ఇచ్చి, తర్వాత క్యాన్సిల్ చేయడం. దసరా తెల్లారి బైపాస్ మీద అటాక్ చేస్తా అని చెప్పి, ఇంటికి పిలిపించుకుని మళ్ళీ తోక ముడవడం.ఎమ్మెల్యే గురించి ఆ పార్టీకి చెందిన వాళ్లే ఏ విధంగా మాట్లాడుతున్నారో సోషల్ మీడియాలో అందరూ చూశారు. ఆ బూతులు వినలేనంతగా ఉన్నాయి.తాగేవాళ్లకు పదవులు ఇవ్వను అని చెప్పిన ఎమ్మెల్యే, ఎలాంటి వాళ్లకు పదవులు ఇచ్చాడు అనేది ఈ మధ్య సోషల్ మీడియాలో వచ్చిన వీడియోలు చూస్తే అందరికీ అర్థమవుతుంది.

ఎమ్మెల్యే గానీ, జగన్ మోహన్ రావు గానీ, ఇద్దరూ కలిసి ఉన్నా, విడిపోయినా దాడులు, కేసులు కామన్. కలిసి ఉంటే ప్రతిపక్షం మీద, విడిపోతే స్వపక్షం మీద ఒకరినొకరు కొట్టుకోవడం, ఒకరి మీద ఒకరు కేసులు పెట్టుకోవడం.మంచిర్యాల ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి, ప్రేమ్ సాగర్ రావుకి ఓటేసి తప్పు చేశామని ఒక నిర్ణయానికి వచ్చారు. దివాకర్ రావుని పదే పదే చూశాం కదా, కొత్త మొహం చూద్దాం అంటే, ఇయ్యాల మా మొహం వాచింది అని ప్రజలు అనుకుంటున్నారు.మంచిర్యాల గొడవల్లో తలదూర్చిన మంత్రి , ఎంపీ ని అడుగుతున్నా. మీ వర్గంలో ఉన్న ఎక్స్ మున్సిపల్ చైర్మన్లు, ఎక్స్ కౌన్సిలర్లు, ఎక్స్ ఎంపీటీసీల మీద కేసుల మీద కేసులు పెట్టించింది. పోలీసులు ఉన్నది మీ కోసమేనా? మంత్రి ఒక క్లారిటీ ఇవ్వాలని . మంచిర్యాల జిల్లా ప్రజలకు, నియోజకవర్గ ప్రజలకు క్లారిటీ ఇవ్వాలి. పోలీసులు తప్పు చేశారా? మీ నాయకులు, కార్యకర్తలు తప్పు చేశారా? పోలీసులు తప్పు చేస్తే వాళ్ల మీద మీరు ఎందుకు చర్యలు తీసుకోలేదు? మీ నాయకులు తప్పు చేస్తే వాళ్ల మీద ఏం చర్యలు తీసుకుంటారు? ఇది ప్రజలకు క్లారిటీగా చెప్పాలి.పోలీసులను అడుగుతున్నా, ఒకటే గ్రూపు వెంకట్రావుపేటలో గానీ, పాత మంచిర్యాలలో గానీ అటాక్ చేసింది వాళ్ల మీద మీ చర్యలు ఏవి? కొట్టిన వాళ్లను వదిలిపెట్టి, అసలైన కారణం ఎవరో మీకు తెలిసినా వాళ్ల జోలికి పోకుండా, చిన్న చిన్న వాళ్లను పట్టుకుని వార్నింగ్ ఇస్తే మంచిర్యాల ప్రశాంతంగా ఉంటుందా? అసలు ప్రేమ్ సాగర్ రావుని, జగన్ మోహన్ రావుని ఇద్దరినీ నగర బహిష్కరణ చేస్తే తప్ప ఈ మంచిర్యాల ప్రశాంతంగా ఉండదు.దివాకర్ రావు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మేము అప్పటి ముఖ్యమంత్రి కి, డీజీపీ కి రిక్వెస్ట్ చేశాం. ఇక్కడికి డైరెక్ట్ ఐపీఎస్ ఆఫీసర్లు, కొత్తగా రిక్రూట్ అయిన యంగ్ బ్యాచ్ ని పోస్టింగ్ ఇవ్వమని. వాళ్లయితే ఎవరి మాట వినకుండా న్యాయం చేస్తారని. 10 సంవత్సరాల టీఆర్ఎస్ పాలనలో ఆరుగురు యంగ్ ఐపీఎస్ ఆఫీసర్లు ఇక్కడికి వచ్చారు.విజయ్ కుమార్ , అఖిల్ మహాజన్ , అశోక్ , సుధీర్ , రక్షిత మూర్తి, రష్మీ పెరుమాళ్ .ఈ మూడు సంవత్సరాలలో ఇక్కడ ఎందుకు ఏసీపీగా ఒక ఐపీఎస్ ని తీసుకురాలేకపోయారు? ఎందుకు రాలేదు? వస్తే శాంతిభద్రతలు కరెక్ట్ గా ఉంటాయని. అలా ఉంటే ఈ ఎమ్మెల్యేకు పైసలు రావు. పైసలు రావాలంటే చెప్పినట్టు చేసే పోలీసులే కావాలి. అందుకే యంగ్ ఐపీఎస్ ఆఫీసర్లను రానివ్వడం లేదు. నేను మీడియా ద్వారా చెబుతున్నా, ఈ ప్రాంతం కరెక్ట్ గా ఉ ఉండాలంటే దీనికి ఏకైక సొల్యూషన్ ఇప్పుడు వచ్చిన కొత్త తెలంగాణ క్యాడర్ యంగ్ ఐ.పీ.ఎస్ ఆఫీసర్ల లో ఒకరిని మంచిర్యాలకు పోస్టింగ్ చేస్తే తప్ప ఈ మంచిర్యాల బాగుపడదు అని అన్నారు ఈ సందర్భంగా అన్నారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పై సొంత పార్టీ నేతలే విమర్శలు

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు విద్యుత్ రావు

మంచిర్యాల (ప్రతినిధి) అక్టోబర్ 28 విజన్ ఆంధ్ర మంచిర్యాల చరిత్రలో ఎప్పుడూ అవిశ్వాస తీర్మానంతో ఒక చైర్మన్‌ను తొలగించిన దాఖలాలు లేవు. మొదటిసారి, చివరి మున్సిపాలిటీ అయిన నస్పూర్‌లో కూడా అవిశ్వాసం పెట్టి ఒక మచ్చ తెచ్చారు.మంచితనాన్ని, మంచి పద్ధతులను తుంగలో తొక్కి, మీ స్వార్థ రాజకీయాల కోసం చేస్తున్నారు. అక్కడ ఇక్కడ మున్సిపల్ చైర్మన్లు మీకు వ్యతిరేకం అవ్వడానికి కారణం ఏంటి?మంచిర్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ ఉప్పలయ్య గారు ప్రెస్ మీట్ పెట్టి చెప్పిన విషయాలు ఏంటి? గత రెండున్నర, మూడేళ్లుగా మేము చెబుతున్న అదే విషయాలను ఆయన చెప్పారు. అది కూడా మీ పార్టీ ఆఫీసులో, కాంగ్రెస్ పార్టీ బ్యానర్ పెట్టి, కాంగ్రెస్ పార్టీ ప్రెస్ మీట్ అని చెప్పి పెట్టారు.అవి సొంత పార్టీ ప్రెస్ మీట్ అని మీ మీదే చెప్పారు. అవి నిజమైతే ఒక్కరోజు కూడా ఎమ్మెల్యేగా మీరు కొనసాగే హక్కు మీకు లేదు. ఆ రోజు ఆ ప్రెస్ మీట్‌లో పాల్గొన్న నాయకులందరి మీద మీరు ఇప్పటికే చర్య తీసుకుని ఉండాలి. తీసుకోలేదు అంటే దాని అర్థం ఏంటి?ఇవాళ నేను చెబుతున్నది కాదు. ఈ జిల్లా మంత్రి వివేక్ గారికి సంబంధించిన వెలుగు పేపర్ గానీ, వి6 ఛానల్ గానీ మంచిర్యాలలో ఎమ్మెల్యేనే దాడులు చేయిస్తున్నాడు అని కథనాలు పుష్కలంగా చూపిస్తున్నాయి.నేను పార్టీని అడుగుతున్నా, కాంగ్రెస్ పార్టీని, తెలంగాణ కాంగ్రెస్ పార్టీని అడుగుతున్నా – అవి నిజమైతే మీరు ఎమ్మెల్యేను ఎందుకు సస్పెండ్ చేయడం లేదు? అవి అబద్ధాలైతే కాంగ్రెస్ పార్టీ తరపు నుంచి వి6 కి, వెలుగుకి ఎందుకు లీగల్ నోటీసులు పోవడం లేదు? మా కేటీఆర్ గారి మీద ఈనాడు పత్రిక తప్పుడు వార్తలు రాస్తే నోటీసు ఇస్తే, చరిత్రలో మొదటిసారి అనుకుంటా ఈనాడు పత్రిక కూడా క్షమాపణ చెప్పింది అని అన్నారు.

కాంగ్రెస్ ఖేల్ ఖతం.. !

తెలంగాణ స్టేట్ బ్యూరో, విజన్ ఆంధ్ర, అక్టోబర్ 28:కాంగ్రెస్ పార్టీకి దేశవ్యాప్తంగా అత్యంత ఘోరమైన పరాజయం ఎదురైంది. 4 రాష్ట్రాల్లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది. బ్యాలెట్ పద్ధతిలో జరిగిన ఈ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ కు బ్యాలెట్ ద్వారానే సమాధానం చెప్పారు. ఈవీఎం మీద నెపం వేసే పరిస్థితి లేకుండా, స్వయంగా ప్రజలే బ్యాలెట్ వేసి తిరస్కరించారు. ఈ ఓటమి కాంగ్రెస్ నాయకత్వం దేశవ్యాప్తంగా చేస్తున్న "ఓట్ చోరీ" ఆందోళన సమయంలోనే రావడం అత్యంత విశేషం. ప్రజలు బ్యాలెట్ నే నమ్ముతున్నారని, ఈవీఎం గొడవ అంతా కేవలం ఓటమిని కప్పిపుచ్చుకునేందుకే అని ఓటర్లు తేల్చి చెప్పారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

కర్నాటకలో 4 సీట్లలో ఘోర ఓటమి..!

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు అతిపెద్ద దెబ్బ కర్నాటకలో తగిలింది. అక్కడ జరిగిన 4 సీట్ల ఎన్నికల్లో కాంగ్రెస్ అన్నింటిలోనూ ఓడిపోయింది. ఒక్క సీటులో కూడా గెలవలేకపోయింది. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రంలోనే ఈ పరిస్థితి రావడం పార్టీని తీవ్రంగా కుంగదీసింది.

ముఖ్యంగా బెంగళూరు టీచర్స్ ఎమ్మెల్సీ సీటు కాంగ్రెస్ కు అత్యంత ప్రతిష్టాత్మకమైనది. అది సిట్టింగ్ సీటు అయినప్పటికీ కాంగ్రెస్ దానిని కోల్పోయింది. ఆ సీటును జేడీఎస్ కైవసం చేసుకుంది. ఉపాధ్యాయ వర్గం కూడా కాంగ్రెస్ ను తిరస్కరించిందనడానికి ఇదే నిదర్శనం.

ఉత్తరప్రదేశ్, బీహార్, మహారాష్ట్రల్లోనూ అదే తీరు!

కర్నాటకకే పరిమితం కాలేదు ఈ ఓటమి పరంపర. ఉత్తరప్రదేశ్, బిహార్, మహారాష్ట్ర రాష్ట్రాల్లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ కు అదే దుస్థితి ఎదురైంది. ఈ 4 రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ పోటీ చేసిన ప్రతి చోటా ఓటమి ఖాయమైంది. ఉత్తరాది నుంచి పశ్చిమాది వరకు ప్రజలు కాంగ్రెస్ కు పట్టం కట్టలేదు. కాంగ్రెస్ అభ్యర్థులు డిపాజిట్లు కూడా కాపాడుకోలేకపోయారన్న చర్చ కూడా నడుస్తోంది.

దేశవ్యాప్తంగా 28 సీట్లలో ఒక్కటి కూడా లేదు – ఖేల్ ఖతం!

ఈ ఎన్నికల ఫలితాలతో దేశవ్యాప్తంగా ఉన్న 28 ఎమ్మెల్సీ సీట్ల విషయంలో కాంగ్రెస్ పరిస్థితి దయనీయంగా మారింది. ఆ 28 సీట్ల ఎన్నికల్లో కనీసం ఒక్క సీటులో కూడా గెలవని కాంగ్రెస్, తన ఉనికినే ప్రశ్నార్థకం చేసుకుంది.

ఒకప్పుడు దేశాన్ని ఏలిన పార్టీ, ఇప్పుడు ఒక్క ఎమ్మెల్సీ సీటు గెలవలేని స్థితికి చేరుకుంది. "కాంగ్రెస్ ఖేల్ ఖతం" అన్న నినాదం ఇప్పుడు రాజకీయ వర్గాల్లోనే కాదు, సామాన్య ప్రజల్లో కూడా బలంగా వినిపిస్తోంది.

తెలంగాణలోనూ పునరావృతమవుతుందా? – విశ్లేషకుల జోస్యం!

ఈ ఓటమి పరంపర తెలంగాణలో కూడా పునరావృతమవుతుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

తెలంగాణలో వచ్చే సంవత్సరం 2 స్థానాల్లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు రానున్నాయి. పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఓటు వేసే ఈ ఎన్నికలు కాంగ్రెస్ కు అగ్నిపరీక్ష కానున్నాయి.

కర్నాటక ఫలితాలే తెలంగాణలోనూ రిపీట్ అవుతాయని, ముఖ్యంగా పట్టభద్రుల్లో కాంగ్రెస్ వ్యతిరేకత బలంగా ఉందని వారు జోస్యం చెబుతున్నారు.

నిరుద్యోగుల ఆగ్రహం – ఉద్యోగాలు లేవు, నోటిఫికేషన్లు లేవు!

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో, ముఖ్యంగా యువతలో తీవ్ర అసంతృప్తి నెలకొంది. మూడేళ్ల కాంగ్రెస్ హయాంలో ఒక్క నోటిఫికేషన్ కూడా వేయలేదని నిరుద్యోగులు ఫైర్ అవుతున్నారు. ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి, యువతను మోసం చేశారన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి.

ప్రతి ఏటా లక్షల మంది నిరుద్యోగులు డిగ్రీలు పూర్తి చేస్తున్నారు, కానీ నోటిఫికేషన్ మాత్రం రావడం లేదు. ఈ కోపం వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు రూపంలో బయటపడుతుందన్నది నిపుణుల అంచనా.

పీఆర్సీ, డీఏలు పెండింగ్ – ప్రభుత్వ ఉద్యోగుల్లో అసంతృప్తి!

అదే సమయంలో పీఆర్సీ, డీఏలు పెండింగ్ ఉండటంతో కాంగ్రెస్ పై అసంతృప్తిలో ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన పీఆర్సీ, డీఏ బకాయిలు ఇప్పటికీ పూర్తి కాలేదు. ఉద్యోగుల సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యంత కీలకమైన ఓటు బ్యాంక్ ఈ ఉద్యోగులదే. వారే అసంతృప్తిలో ఉంటే, ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పరిస్థితి ఏమిటో ఊహించవచ్చు.

యువత ఓటు, ఉద్యోగుల ఓటు, పట్టభద్రుల ఓటు, ఉపాధ్యాయుల ఓటు – అన్నీ కలిసి కాంగ్రెస్ కు వ్యతిరేకంగా మారితే, తెలంగాణలో కూడా కర్నాటక ఫలితాలే రిపీట్ అవుతాయన్నది విశ్లేషకుల మాట.

సోలార్ ప్యానెళ్ల ఏర్పాటులో కొండారెడ్డిపల్లి గ్రామం ఆదర్శం

ప్రతి ఇంటికీ సౌర విద్యుత్ సదుపాయం కల్పించి

- 100 శాతం సోలార్ గ్రామంగా తీర్చిదిద్దాలి

,-నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

అచ్చంపేట అక్టోబర్ 28 (విజన్ ఆంధ్ర) నాగర్‌కర్నూల్ : జిల్లాలోని బల్మూర్ మండలం కొండారెడ్డిపల్లి గ్రామాన్ని మోడల్ సోలార్ విలేజ్‌గా అభివృద్ధి చేస్తూ, ప్రతి ఇంటికీ సోలార్ ప్యానెళ్ల ద్వారా సౌర విద్యుత్ సదుపాయం కల్పించేందుకు చేపడుతున్న చర్యలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ పేర్కొన్నారు. కొండారెడ్డిపల్లి గ్రామాన్ని 100 శాతం సోలార్ గ్రామంగా తీర్చిదిద్దడం ద్వారా సంప్రదాయ విద్యుత్‌పై ఆధారపడటాన్ని తగ్గించడంతోపాటు, పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. బుధవారం బల్మూర్ మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రా తో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ పర్యటించారు.

ఈ సందర్భంగా గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లు, అంగన్‌వాడీ కేంద్రం, గృహాలపై ఏర్పాటు చేసిన సోలార్ ప్యానెళ్లు, గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఆయా పనుల పురోగతిపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలేపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ రీ సర్వే పనులను పరిశీలించారు.

కొండారెడ్డిపల్లి గ్రామంలో గృహాలపై ఏర్పాటు చేసిన సోలార్ ప్యానెళ్లను పరిశీలించిన కలెక్టర్, ఇప్పటివరకు పూర్తయిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఇప్పటివరకు సుమారు 101 ఇళ్లపై సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు చేసినట్లు అధికారులు వివరించారు. తెలంగాణ రెడ్కో భాగస్వామ్యంతో గ్రామంలోని ప్రతి ఇంటికీ సౌర విద్యుత్ సదుపాయం కల్పించేందుకు చర్యలు చేపట్టడం పట్ల జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. మిగిలిన ఇళ్లపై కూడా సోలార్ ప్యానెళ్ల ఏర్పాటును వేగవంతం చేసి, గ్రామాన్ని పూర్తిస్థాయి సోలార్ గ్రామంగా అభివృద్ధి చేయాలని సూచించారు. నూతనంగా నిర్మిస్తున్న ఇళ్లకు సైతం త్వరితగతిన సోలార్ కనెక్షన్లు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఎల్లమ్మ, పార్వతమ్మ ఇళ్లను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ పరిశీలించారు. నిర్మాణ పనుల ప్రస్తుత స్థితి, ఇప్పటివరకు లబ్ధిదారులకు అందిన బిల్లులు, పెండింగ్‌లో ఉన్న బిల్లుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు రూ. 3.40 లక్షల మేర బిల్లులు అందాయని, మరో బిల్లు పెండింగ్‌లో ఉందని అధికారులు వివరించారు. పెండింగ్ బిల్లులను క్షుణ్ణంగా పరిశీలించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు

. ఇందిరమ్మ ఇళ్లలో నాణ్యత ప్రమాణాలను పాటించాలి కలెక్టర్

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్మాణ పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, కేంద్రం నిర్వహణ, పిల్లల సంరక్షణకు సంబంధించిన అంశాలను పరిశీలించారు. చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించడంతోపాటు, వారి ఆరోగ్యం, ఎదుగుదలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సిబ్బందికి సూచించారు గ్రామంలో రూ. 20 లక్షల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ పరిశీలించారు.

ఇప్పటివరకు సుమారు 70 శాతం పనులు పూర్తయ్యాయని, మరో రెండు నెలల్లో భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తామని అధికారులు వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్, నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని, పనుల్లో జాప్యం జరగకుండా గ్రామ పంచాయతీ భవనం పూర్తయితే స్థానిక ప్రజలకు అవసరమైన పరిపాలనా సేవలు మరింత సులభంగా అందించేందుకు వీలవుతుందని పేర్కొన్నారు. నిర్మాణ పనుల పురోగతిని సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, నిర్ణీత సమయంలో పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

భూ రీ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

అనంతరం బల్మూర్ మండలం పోలేపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ రీ సర్వే పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భూముల వివరాల సేకరణ, సర్వే ప్రక్రియ, భూ రికార్డుల నమోదు తదితర అంశాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. భూ రీ సర్వేను డిజిటల్ విధానంలో వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.

క్షేత్రస్థాయిలో భూముల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, రికార్డుల్లో ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. సర్వే ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించాలని, భూ వివరాల నమోదు విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తూ, సర్వే ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు.

అధికారులు, గ్రామ సర్పంచ్ రాధాకృష్ణ, గ్రామ ఉపసర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

సూపర్ ఎల్‌నినో కోరల్లో నేలతల్లి..!!

- అన్నదాతకు అండగా 'శ్రీధర' రక్ష

- యాసంగిలో వరి వద్దు.. ప్రత్యామ్నాయమే ముద్దు

- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపు

- చుక్క నీటిని కాపాడుకుందాం.. ప్రతి ఆవాసానికీ తాగునీటి భరోసా

పెద్దపల్లి బ్యూరో చీఫ్, అక్టోబర్ 28 (విజన్ ఆంధ్ర): ఆకాశం వైపు ఆశగా చూసే అన్నదాత కళ్లల్లో కన్నీటి చారికలు కనిపించకూడదు. కరవు కోరలు చాచినా.. కాలం కలిసిరాకపోయినా.. చెమటోడ్చే రైతు గుండె నిబ్బరం కోల్పోకూడదు. 'సూపర్ ఎల్‌నినో' ముంచుకొస్తున్న విపత్తు వేళ.. అన్నదాతల సంక్షేమమే పరమావధిగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముందుండి భరోసా కల్పించారు. సమస్య తీవ్రతను ముందే గుర్తించి, యాసంగిలో రైతును నష్టాల ఊబిలోకి పోకుండా కాపాడేందుకు సమగ్ర కార్యాచరణకు శ్రీకారం చుట్టారు.

బుధవారం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, డీసీపీ రాంరెడ్డిలతో కలిసి మంత్రి శ్రీధర్ బాబు సుదీర్ఘంగా, లోతుగా సమీక్ష నిర్వహించారు. అధికారుల పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వర్షపాతం లోటు, పాతాళానికి పడిపోతున్న భూగర్భ జలాలు, ప్రాజెక్టుల్లో నీటి లభ్యతను స్వయంగా పరిశీలించి స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.

రైతు కన్నీరు తుడవడమే మన ధర్మం: మంత్రి శ్రీధర్ బాబు

సమీక్షా సమావేశంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అత్యంత భావోద్వేగంగా, బాధ్యతాయుతంగా ప్రసంగించారు. "ఖరీఫ్‌లో రైతన్న కష్టపడి వేసిన ప్రతి గింజనూ కాపాడాలనే తపనతో.. నీటిపారుదల శాఖతో నిరంతరం సంప్రదింపులు జరిపి ఎస్సారెస్పీ ద్వారా చివరి ఆయకట్టు దాకా నీళ్లు ఇచ్చాం. కానీ రాబోయే యాసంగి పరీక్షా సమయం. ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు లేవు.. భూగర్భ జలాలు పాతాళానికి పడిపోతున్నాయి. ఈ గడ్డుకాలంలో మళ్లీ వరి వేసి రైతులు అప్పులపాలు కాకూడదు. రాజస్థాన్ వంటి తీవ్ర నీటి ఎద్దడి ప్రాంతాల్లో అమలవుతున్న తక్కువ నీటి సాగు నమూనాలను పరిశీలించి, మన జిల్లా నేలలకు సరిపడే ప్రణాళికలు రూపొందించాలి. సాంప్రదాయ పంటల మోజు వీడి చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, నూనెగింజల వైపు రైతన్నను నడిపించాలి. వ్యవసాయ అధికారులు రైతుల గుమ్మం వద్దకు వెళ్లి ధైర్యం చెప్పాలి."

చుక్క నీరు వృథా కావొద్దు.. ఆవాసాలకు నిరంతర సరఫరా!

రానున్న ఏడాది పాటు తాగునీటి అవసరాలకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి స్పష్టం చేశారు. మనుషులకే కాదు, మూగజీవాలకూ గొంతు ఎండిపోకుండా మిషన్ భగీరథ, ఎల్లంపల్లి నిల్వలను పొదుపుగా వాడుకోవాలని ఆదేశించారు. రోడ్లు కడగడం, వాహనాల శుభ్రత వంటి వాటికి తాగునీటిని వృథా చేయకుండా ప్రజల్లో చైతన్యం తేవాలన్నారు.

ప్రజాప్రతినిధులే ట్రెండ్‌సెట్టర్స్ కావాలి!

విద్యుత్ సంక్షోభ నివారణకు సరికొత్త ఆధునిక ఆలోచనను మంత్రి పంచుకున్నారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కింద ప్రతి ఒక్కరూ సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. "సర్పంచ్ నుంచి మార్కెట్ కమిటీ చైర్మన్లు, ప్రజాప్రతినిధుల వరకు అందరూ ముందుగా తమ ఇళ్లపై సోలార్ ప్యానెళ్లు బిగించుకోవాలి. మనం ఆదర్శంగా నిలిస్తేనే ప్రజలు అనుసరిస్తారు. సౌర విద్యుత్ ఒక విప్లవంలా మారాలి." అని పిలుపునిచ్చారు.

దళారుల మాయలో పడొద్దు.. రైతుకు గిట్టుబాటు దక్కాల్సిందే!

ధాన్యం కొనుగోళ్లలో రైతన్నకు ఒక్క పైసా నష్టం జరిగినా సహించేది లేదని మంత్రి హెచ్చరించారు. ప్రైవేట్ వ్యాపారులు కుమ్మక్కై ధర తగ్గిస్తే చూస్తూ ఊరుకోబోమని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధర అందిస్తామని భరోసా ఇచ్చారు. పారదర్శకతకు పెద్దపీట వేయాలని అధికారులకు కితాబునిచ్చారు.

నేతల గళం.. ప్రణాళికా బలం.!.

ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు

"రైతుకు 12 గంటల నాణ్యమైన కరెంట్ ఇస్తున్నాం. వరికి బదులు మొక్కజొన్న, శనగ వంటి పంటలు వేస్తే తక్కువ నీటితో అద్భుతమైన లాభాలు వస్తాయి. పంట వ్యర్థాలను కాల్చకుండా భూసారాన్ని కాపాడాలి."

కలెక్టర్ కోయ శ్రీహర్ష "అక్టోబర్‌లో చుక్క వర్షం పడలేదు. భూగర్భ జలాలు 1.41 మీటర్ల లోతుకు పడిపోయాయి. ఎల్లంపల్లిలో 17.62 టీఎంసీలు ఉండటంతో 285 రోజుల పాటు తాగునీటికి ఢోకా లేదు. నవంబర్ రెండో వారం నుంచి 311 కేంద్రాల ద్వారా 2.75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేస్తున్నాం."

రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ "తాగునీటి సరఫరాలో అంతరాయం రాకుండా అవసరమైతే డెడ్ స్టోరేజీ నుంచి కూడా నీటిని ఎత్తిపోసేందుకు ఇప్పటినుంచే సిద్ధంగా ఉండాలి."

సన్న రక...

రోస్టర్ పాయింట్ సవరించే వరకు ఉద్యమం

- మాలల జేఏసీ చైర్మన్ ఆస లక్ష్మణ్

దౌల్తాబాద్,అక్టోబర్ 28(విజన్ ఆంధ్ర): మాలలకు అన్యాయం చేస్తున్న రోస్టర్ పాయింట్‌ను ప్రభుత్వం వెంటనే సవరించాలని మాల జేఏసీ జిల్లా చైర్మన్ ఆస లక్ష్మణ్ డిమాండ్ చేశారు. రోస్టర్ పాయింట్ సవరించే వరకు ఉద్యమం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. నవంబరు 5న భూంపల్లి--అక్బర్‌పేట మండల కేంద్రంలో నిర్వహించనున్న దుబ్బాక నియోజకవర్గ మాలల సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మాల జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం సూరంపల్లిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సదస్సు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ, రోస్టర్ పాయింట్ల కేటాయింపుతో మాల విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా ఎస్సీల సామాజిక స్థితిగతులను అధ్యయనం చేసిన తర్వాతే వర్గీకరణ చేపట్టాలని పేర్కొన్నారు.

ఆర్మూర్‌లో రోడ్ల దుస్థితి పట్టించుకోని అధికారులు

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా అక్టోబర్ 28 (విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ పట్టణం లో నీ పెర్కిట్ నుంచి నిర్మల్ వైపు వెళ్లే రహదారి దుస్థితి చూస్తుంటే బాధ కలగక మనదు రోడ్డుపై అడుగడుగునా గుంతలు దుమ్ము. ధూళి అధ్వయనంగా మారిన ప్రయాణ పరిస్థితులు ఉన్నప్పటికీ ప్రజా ప్రతి నిధులు సంబంధిత అధికారులు ఈ సమస్య కనిపించదం లేదా ప్రజలు. ఎదుర్కొంటున్న ఇబ్బందులు వారికి పట్టవా ఇది కేవలం రోడ్డ సమస్య కాదు ప్రజల ప్రాణాలకు సంబంధించిన అత్యవసర సమస్య ఈ రహదారిపై ప్రతిరోజూ ఆర్టిసి బస్సులు కార్లు ఆటోలు ద్విచక్ర వాహనాలు ఇతర భారీ వాహనాలు వెళు తూ ఉంటాయి. రోడ్డుపై ఉన్న గుంతల కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ద్విచక్ర వాహనదారులు గుంతలను తప్పించుకునే క్రమంలో ప్రమాదాలకు గురయ్యే ప్రమాదం ఉంది భారీ వాహనాలు వెళ్లినప్పుడు దుమ్ము విపరీతంగా లేచి కళ్ళల్లో పడుతుంది దీంతో వాహనదారులకు ఎదురుగా వచ్చే వాహనాలు సరిగా కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉ ంది ఈ మార్గంలో పాత జాతీయ రహదారి ఎన్ హెచ్ 44 పరిధిలో ఉన్న ప్రాంతాలలో రెండు మూడు ఫంక్షన్ హాల్ కూడా ఉన్నాయి వివాహాలు ఇతర శుభకార్యాలు సమయంలో. చుట్టు పక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ మార్గంలో

ప్రయాణిస్తారు ఇలాంటి రహదారిపై సరైన మరమ్మతులు చేపట్టకపోతే ఏదైనా పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉంది.
ఈ రహదారిని సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి రోడ్డపై ఉన్న గుంతలను తక్షణమే పూడ్చి అత్యవసర మరమ్మత్తులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.
అవసరమైన నిధులు వెంటనే ప్రభుత్వం మంజూరు చేసి రహదారిని బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు.
సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఈ రహదారికి మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు న్యాయం చేయాలని వాహనదారులు గ్రామస్తులు కోరుతున్నారు.

ఆర్మూర్ లోని తెలంగాణ రెండవ అతి పెద్ద పిరమిడ్‌ను సందర్శించిన హైదరాబాద్ పిరమిడ్ మాస్టర్లు

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా అక్టోబర్ 28 (విజన్ ఆంధ్ర) : నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ లో గల తెలంగాణ రాష్ట్రంలోనే అత పెద్ద రెండవ పిరమిడ్ గా పేరుగాంచిన శ్రీ నవనాథ సిద్దేశ్వర సిద్దుల గుట్ట పిరమిడ్ ను హైదరాబాద్ నుండి విచ్చేసిన సీనియర్ పిరమిడ్ మాస్టర్ల బృందం సందర్శించి ప్రత్యేక ధ్యానం నిర్వహించారు. ఆర్మూర్ పట్టణ శివారులో సిద్దుల గుట్ట కొండపై నిర్మించిన ఈ భారీ పిరమిడ్ సుభాష్ పత్రీజీ గురువుగారి సంకల్పంతో ఆర్మూర్ కు చెందిన తిరుమల గంగారం రెడ్డి సహాయ సహకారాలతో పిరమిడ్ మాస్టర్ల కృషితో నిర్మితమైన తెలంగాణ లోనే కడ్తాల్ మహేశ్వర మహా పిరమిడ్ తర్వాత రెండవ అతిపెద్ద పిరమిడ్ గా దీనిని విశేష గుర్తింపు ఉంది ఇక్కడ ఒకేసారి 1000 మంది కూర్చొని ధ్యానం చేయవచ్చు. హైదరాబాద్ నుండి వచ్చిన సీనియర్ పిరమిడ్ మాస్టర్లు ఈ గుట్ట పై పిరమిడ్ లో ధ్యానం చేయడం ద్వారా అపారమైన .విశ్వశక్తి. కాస్మిక్. ఎనర్జీ. లభించిందని ఇక్కడి ప్రశాంత వాతావరణం ధ్యానానికి ఎంతో అనుకూలంగా ఉందని తెలిపారు. శ్రీ నవనాథ సిద్దుల గుట్టపై నవనాథ సిద్దులు తపస్సు చేసిన ఈ పవిత్ర గుట్టపై పిరమిడ్ నిర్మాణం జరగడం వల్ల ఈ ప్రాంతం. మరింత శక్తి వంతంగా మారిందని వారు పేర్కొన్నారు. పిరమిడ్ విశిష్టత నవనాథుల సిద్దుల గుట్ట పిరమిడ్. ఆర్మూర్ తెలంగాణ ఆధ్యాత్మిక పర్యటక.

కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భనలో స్థానిక పిరమిడ్ మాస్టర్లు ధ్యానులు కూడా పాల్గొని సామూహిక ధ్యానం చేశారు. ప్రతి ఒక్కరూ ఈ అద్భుత పిరమిడ్ ను సందర్శించి ధ్యానం చేసి ఆత్మ జ్ఞానాన్ని పొందాలని హైదరాబాద్ చెందిన సీనియర్ పిరమిడ్ మాస్టర్లు. పేర్కొన్నారు.

ఆదాని సిమెంట్‌తో కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఒప్పందం (ఎం ఓ యు)

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా అక్టోబర్ 28 (విజన్ ఆంధ్ర) : విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యతో పాటు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను అందించాలని లక్ష్యంతో మా కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విభాగం ప్రముఖ సంస్థ అయిన ఆదాని సిమెంట్ తో అవగాహన ఒప్పందం (ఎం ఓ యు) కుదుర్చుకుంది ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు పారిశ్రామిక సందర్శనలు ఇంటర్న్ షిప్ష పరిశ్రమల నిపుణులతో అతిథి ఉపన్యాసాలు ప్రత్యక్ష ప్రాజెక్టులపై మార్గదర్శకత్వం వంటి అవకాశాలు లభించ నున్నాయి ఈ ఒప్పందం విద్యార్థుల సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడం తోపాటు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా వారి నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు దోహదపడు తుందని కళాశాల యజమాన్యం ఆశాభావం వ్యక్తం చేసింది.
ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ. అండ్ కరస్పాండెంట్ శ్రీ అల్జాపూర్ దేవేందర్ గారు మాట్లాడుతూ.
విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారిని పారిశ్రామిక రంగానికి అవసరమైన నైపుణ్యాలతో తీర్చిదిద్దడమే కళాశాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఆదాని సిమెంట్తో కుదుర్చుకున్న ఈ ఒప్పందం విద్యార్థులకు పరిశ్రమల పనితీరును ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు నూతన. సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకునేందుకు భవిష్యత్తులో. మెరుగైన ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చు కునేందుకు ఉపయోగపడు తుందని

పేర్కొన్నారు.
ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా. కే శ్రీనివాస్ గారు మాట్లాడుతూ సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు. తరగతి గది బోధనతో పాటు పరిశ్రమల్లో అనుభవ పూర్వక విద్య ఎంతో అవసరమని తెలిపారు. ఆదాని. సిమెంట్తో కుదుర్చుకున్న ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు పరిశ్రమల పని విధానాలు అధిక నిర్మాణ రంగ సాంకేతికలు నాణ్యత ప్రమాణాలు. మరియు ప్రాజెక్టుల నిర్వహణపై అవగాహన పెరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.
ఈ ఒప్పందం కళాశాల విద్య ప్రమాణాలను మరింత మెరుగు పరచడంతో పాటు విద్యార్థులకు పరిశ్రమలతో ప్రత్యక్ష సంబంధాలను ఏర్పరచుకు నేందుకు దోహదపడు తుందని కళాశాల యజమాన్యం పేర్కొంది.
ఈ సందర్భంగా. కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విభాగ అధిపతి (హెచ్ ఓ డి) శ్రీమతి దీపిక గారు మాట్లాడుతూ.
ఆదాని సిమెంట్తో కుదుర్చుకున్న ఈ అవగాహన. ఒప్పందం సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉ ంటుందని తెలిపారు.
ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు పారిశ్రామిక సందర్శనలు ఇంటర్న్ షిప్ష పరిశ్రమల నిపుణుల ద్వారా అతిథి ఉపన్యాసాలు ప్రత్యక్ష ప్రాజెక్టులపై మార్గదర్శకత్వం వంటి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు విద్యార్థుల పరిశ్రమల్లో అనుసరించే అధిక సాంకేతిక పరిజ్ఞానాన్ని నిర్మాణ రంగంలోని నూతన పద్ధతులను తెలుసుకోవడంతో పాటు తమ సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని భవిష్యత్తులో మంచి ఉద్యోగ అవకాశాలను పొందెందుకు ఈ ఒప్పందం ఎంతగానో దోహదపడు తుందని ఆమె ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల యజమాన్యం ప్రతినిధులు కళాశాల ప్రిన్సిపల్ డా. కే శ్రీనివాస్ గారు కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏఓ). శ్రీ బి నరేందర్ గారు మరియు సివిల్ ఇంజనీరింగ్. విభాగం అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

అమరులైన పోలీసుల సేవలకై కొవ్వొత్తుల ర్యాలీ

ముధోల్:28అక్టోబర్:విజన్ ఆంధ్ర : దేశ రక్షణ,ప్రజల భద్రత కోసం ప్రాణాలను అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని ముధోల్ సీఐ రవీందర్ నాయక్ అన్నారు.పోలీసుఅమరవీరుల వారోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి ముధోల్‌లో పోలీసుల ఆధ్వ ర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా అమర వీరుల సేవలను స్మరించుకుంటూ వారికిఘననివాళులర్పించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల త్యాగాలు సమా జానికి ఎల్లప్పుడూ స్ఫూర్తి దాయకమన్నారు. ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.కొవ్వొత్తుల ర్యాలీ ద్వారా అమరవీ రుల సేవలను గుర్తుకు చేసుకుంటూ అమరవీరులైన పోలీసుల సేవలు జోహార్లు ..జోహార్లు అంటూ నినా దాలు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, ఆశ్రమ పాఠశాల విద్యార్థులు,నాయకులు పాల్గొన్నారు

పోలీసుల విధి నిర్వహణపై చిన్నారులకు అవగాహన

- చిలిపిచేడ్ పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్

చిలిపిచేడ్ అక్టోబర్ 28 విజన్ ఆంధ్ర: మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ శాఖ పనితీరు, పోలీసుల విధులపై అవగాహన కల్పించేందుకు చిలిపిచేడ్ పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని బుధవారం నాడు స్టేషన్ హౌస్ ఆఫీసర్ నర్సింలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలు, కేసుల నమోదు,దర్యాప్తు ప్రక్రియ,శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర గురించి వివరించారు. ప్రజల రక్షణ,నేరాల నియంత్రణలో పోలీసులు నిర్వహించే బాధ్యతలను తెలియజేశారు. అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,ఆన్‌లైన్‌లో వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకొని క్రమశిక్షణతో మెలగాలని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు పోలీస్ శాఖ పనితీరును ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం కలిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నర్సింలు,హెడ్ కానిస్టేబుల్ ఎలియాస్ రెడ్డి,కానిస్టేబుల్ చైతన్య కుమార్,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

వచ్చేనెల 22న అచ్చంపేట పట్టణంలో గద్దర్ విగ్రహావిష్కరణ

అచ్చంపేట అక్టోబర్ 28 (విజన్ ఆంధ్ర) : ప్రజా యుద్ధనౌక గద్దర్ అన్న విగ్రహ ఆవిష్కరణ వచ్చేనెల 22 వ తేదీన అచ్చంపేట పట్టణంలో రుద్రాభిషిస్తున్న కార్యక్రమం సంబంధించి కరపత్రాలు విడుదల చేశారు ఈ సందర్భంగా రామ్ రహీం ఆటో యూనియన్ అధ్యక్షులు మహబూబ్ అలీ మాట్లాడుతూ కళాకారుడు సామాజికవేత్త మన దేశానికి వెలుగు నింపిన మహనీయులు పెద్దలు గౌరవనీయులు కీర్తిశేషులు గద్దర్ అన్న గారిని స్మరించుకోవడం కొరకు అనునిత్యం ప్రతిరోజు స్మరించుకోవాలి కాబట్టి అచ్చంపేట పట్టణంలో కొత్త బస్టాండ్ దగ్గర గద్దర్ అన్న విగ్రహ ఆవిష్కరణ చేస్తున్నందుకు చాలా సంతోషం తెలియపరుస్తున్నాము గద్దర్ అన్న విగ్ర ఆవిష్కరణ అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గారి చేతుల మీదుగా విగ్రహ ఆవిష్కరణ జరగడం చాలా అదృష్టంగా భావిస్తున్నాము రామ్ రహీం లోపల ఆటో యూనియన్ డ్రైవర్ల అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ముందు ఉంటాము యూనియన్ అధ్యక్షులు మహబూబ్ అలీ గౌరవ అధ్యక్షులు అషా యూనియన్ ఉపాధ్యక్షులు వెంకటేష్ యూనియన్ పెద్దలు శ్రీనివాసచారి

మల్లేష్ అఖిల్ నరేందర్ షబ్బీర్అశోక్ మరియు విగ్రహ కమిటీ పెద్దలు జక్కగోపాల్ పాండు మురళి మోహన్ నాగేష్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

కోరలు చాస్తున్న కరువు..

ఉమ్మడి జిల్లాలో 22 కరువు మండలాల ప్రకటన

నిజామాబాద్ అక్టోబర్28:(విజన్ ఆంధ్ర) :ఎల్‌నినో ప్రభావం అన్నదాతలపై పడింది. ఇప్పటికే పెట్టుబడి పెట్టి సాగు చేసిన పంటలు చేతికి వస్తాయన్న గ్యారెంటీ లేకపోవడంతో ఆగం అవుతున్నారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో 22 మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించడంతో ఇటు అన్నదాతలు, అటు సామాన్య ప్రజల్లో ఆందోళన నెలకొంది.

వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో..

ఉమ్మడి జిల్లాలో కరువు కోరలు చాస్తోంది. వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. వర్షాల పరిస్థితిని అంచనా వేసి ఉమ్మడి జిల్లాలోని 22 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించింది. ఎల్?నినో ప్రభావంతో రానున్న రోజుల్లో వర్షాభావ పరిస్థితి మరింత పెరిగే అవకాశం ఉండటంతో రైతులు, సామాన్య ప్రజలకు అధికారులు అవగాహన కల్పిస్తున్నారు.

22 కరువు ప్రాంత మండలాల ప్రకటన

ప్రభుత్వం విడుదల చేసిన జాబితా ప్రకారం ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 22 మండలాలు మోస్తరు కరువు జాబితాలో ఉన్నాయి. కామారెడ్డి జిల్లాలో జుక్కల్, పెద్ద కొడప్?గల్?, సదాశివనగర్, మహమ్మద్ నగర్ మండలాలను కరువుగా ప్రకటించగా, నిజామాబాద్ జిల్లాలో నవీపేట్, నందిపేట్, ఆర్మూర్, ముప్కాల్, మెండోరా, ఎర్గట్ల, వేల్పూర్, మాక్లూర్, నిజామాబాద్ నార్త్, నిజామాబాద్ రూరల్, నిజామాబాద్ సౌత్, ముగ్పాల్, ఇందల్వాయి, మోస్రా, చందూర్, ఆలూర్, వర్ని, పోతంగల్ మండలాలు కరువు జాబితాలో చేరాయి. ఈ మండలాల్లో వర్షపాతం 20శాతం నుండి 59శాతం వరకు తక్కువగా నమోదవడంతో మోస్తరు కరువుగా ప్రకటించారు.

ఎల్?నినో ప్రభావం.. ఆరుతడి పంటలపై అవగాహన

రాష్ట్రవ్యాప్తంగా ఎల్?నినో కారణంగా రుతుపవనాలు బలహీనపడి వర్షాలు తగ్గిపోయాయి. దీంతో భూగర్భ జలాలు పాతాళానికి పడిపోయాయి, చెరువులు, కుంటలు ఎండిపోయాయి. ఈ నేపథ్యంలో రైతులు నష్టపోకుండా ఉండేందుకు వ్యవసాయ శాఖ అధికారులు ఆరుతడి పంటల వైపు మళ్లాలని సూచిస్తున్నారు. తక్కువ నీటితో, తక్కువ పెట్టుబడితో పండే జొన్న, సజ్జ, మినుము, పెసర, శనగ, పొద్దుతిరుగుడు, ఆముదం వంటి పంటలు వేస్తే కరువు పరిస్థితుల్లో కూడా కొంత దిగుబడి వచ్చే అవకాశం ఉందని అవగాహన కల్పిస్తున్నారు.

వరిపంటపై ఆంక్షలు

ఉమ్మడి జిల్లాలో రైతులందరూ వరి పంట మీదనే ఆధారపడ్డారు. కానీ వరి సాగుకు ఎకరాకు వేల లీటర్ల నీరు అవసరం. ప్రస్తుతం నీటి లభ్యత లేని పరిస్థితుల్లో వరి వేస్తే పంట ఎండిపోయి పెట్టుబడి కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదు. దాంతో ఈ యాసంగిలో వరి సాగును వీలైనంత తగ్గించుకోవాలని, తప్పని పరిస్థితుల్లో అయితే తక్కువ కాలంలో పండే వరి రకాలను ఎంచుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లో వరిపంట వేయడానికి అధికారులు ససేమిరా అంటున్నారు. దాంతో అన్నదాతల్లో ఆందోళన నెలకొంది.

నీటిని పొదుపుపై సూచనలు

కరువు మండలాల్లో ప్రతి నీటిచుక్క బంగారంతో సమానం. అందుబాటులో ఉన్న నీటిని బిందుసేద్యం, తుంపర సేద్యం ద్వారా పొదుపుగా వాడుకోవాలని అధికారులు చెబుతున్నారు. ఇష్టానుసారంగా బోర్లు వేయడం, నీటిని వృథా చేయడం చేయవద్దని హెచ్చరిస్తున్నారు. కరువు మండలాలకు ప్రభుత్వం కల్పించే ప్రత్యేక సౌకర్యాలైన పంట రుణాల వసూలు వాయిదా, ఉపాధి హామీ పని దినాల పెంపు, తాగునీటి ట్యాంకర్ల సరఫరా, పశుగ్రాసం కేంద్రాల ఏర్పాటు వంటి వాటిని రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

రైతులు వినే పరిస్థితుల్లో ఉన్నారా..?

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యవసాయాధారిత ప్రాంతం. ఇక్కడ వరిసాగు ఎక్కువ. రైతులకు సైతం వరిసాగు తప్ప ఇతర పంటలపై అంతగా ఆసక్తి లేని పరిస్థితి. సీజన్ పరిస్థితులు ఎలా ఉన్నా ఎక్కువగా వరిసాగు వైపే అన్నదాతలు దృష్టి సారిస్తారు. ఇప్పటికే అది రుజువైంది కూడా. గత సీజన్ పూర్తికాక ముందునుంచే ఆరుతడి పంటలే వేయాలని అధికారులు సూచించినా రైతులు లక్షల ఎకరాల్లో వరిపంట వేశారు. అయితే ప్రస్తుతం ఉన్న వర్షాభావ పరిస్థితుల్లో రైతులు వరిసాగు వద్దంటే వినే పరిస్థితి ఉందా అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. క్షేత్రస్థాయిలో రైతుల వద్దకు నేరుగా అధికారులు వెళ్లి అవగాహన కల్పించలేదన్న టాక్ వినిపిస్తోంది. ఈ తరుణంలో రైతులు తీసుకునే నిర్ణయం ఇప్పుడు ఆందోళన రేకెత్తిస్తోంది.

కరువు మండలాలుగా ప్రకటిస్తే.. పంట నష్టపోయిన అర్హులైన రైతులకు ప్రభుత్వం ప్రత్యక్ష నగదు బదిలీ విధానాన్ని అమలు చేస్తుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకి పెట్టుబడి సాయం జమ చేస్తుంది. కరువు ప్రభావిత ప్రాంతాల్లోని బ్యాంకర్లతో ప్రభుత్వం సమావేశాలు నిర్వహిస్తుంది. రైతులు తీసుకున్న పాత పంట రుణాల వసూళ్లపై బలవంతపు చర్యలు తీసుకోకుండా ఆపుతుంది. పాత రుణాలను దీర్ఘకాలిక రుణాలుగా రీషెడ్యూల్? చేయడంతో పాటు కొత్త పంట రుణాలు ఇవ్వాలని బ్యాంకర్లను ఆదేశిస్తుంది. అలాగే తాగునీటి సరఫరాను మెరుగుపర్చేందుకు ప్రత్యేక నిధులు కేటాయించే అవకాశం ఉంది.